గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

సంపుటి 8 • సంచిక 9 • డిసెంబర్ 2025 • వెల రూ.18/-

తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

ఆసక్తి

ప్రత్యేకసంచిక


RAMRAJ
CULTURE CLUB®
MATCHING DHOTIS • SHIRTS
Where Heritage Meets Harmony
Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops
Shop online at www.ramrajcotton.in
SCAN QR CODE FOR STORE LOCATION

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

ఏ విషయంపట్ల మనకు ఆసక్తి అనే విషయాన్ని గ్రహించి
ఆ దిశలో పురోగమించేందుకు నిరంతర కృషితో
జీవితంలో విజయశిఖరాన్ని చేరుకునేందుకైన మార్గాలను సూచించే

ఆసక్తి
ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన
పుస్తకాన్ని మీకు
అందించడాన్ని గర్వంగా
భావిస్తున్నాము.

గౌరవనీయులకు...

నమస్కారం.

పిల్లల యొక్క సహజ లక్షణం నేర్చుకోవడమే. ఒక్కొక్కరోజు కొత్త కొత్త విషయాలను ఆసక్తితో వెదికి వెదికి నేర్చుకుంటున్నప్పుడే చిన్నారులు ఆరోగ్యవంతంగా పెరుగుతుంటారు. ఆసక్తితో పలు ప్రశ్నలను అడుగుతుండే పిల్లలు వ్యక్తిత్వ వికాసంతో పెరుగుతుంటారు.

మనుషులకు ఆసక్తి అనే భావన సహజ సిద్ధంగానే ఉంటుంటుంది. దేని పట్ల మనం అధికమైన ఆసక్తిని చూపుతున్నామనే విషయం ముఖ్యం. ఒక్కొక్క ప్రాయంలో నేర్చుకోవడమనేది కార్యనిర్వహణలో ప్రధాన అంశంలా ఆసక్తి అనే భావోద్వేగం ఉంటుంటుంది. అది మన జీవితాన్ని ఉత్సాహవంతంగా మార్చుతుంటుంది. మనస్సును ప్రేరేపిస్తూ, నూతనోత్సాహాన్ని అందిస్తూ ఉంటుంది. ఆసక్తి లేని జీవితంలో, అన్ని విషయాలపట్ల ఒక విధమైన విరక్తి భావన ఏర్పడుతుంటుంది.

ఏ విషయంపట్ల మనకు ఆసక్తి పెరుగుతుందో, అదే మన జీవితములో ఎత్తుపల్లాలను తీర్మానిస్తుంటుంది. ఉదయస్తోన్న ఒక్కొక్క రోజును ఆనందమయంగా మార్చివేసేందుకు, ఆసక్తి అనే భావనే పునాది. మంచి విషయాలపట్ల ఆసక్తి తగ్గని మనుషులు తృప్తికరమైన జీవితాన్ని జీవిస్తుంటారు. చెడు విషయాలపైన అధికముగా దృష్టిని కేంద్రీకరిస్తుండేవారు, వాటి యొక్క ఫలితాలను ఎదుర్కోవడము జరుగుతూ ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే, ఆసక్తి అనేది తెలివితేటలకు సంబంధించిన భావోద్వేషం. నేర్చుకోవడం, కొత్త విషయాలను అర్థం చేసుకునేందుకు, వాటిని ఏవిధంగా చేయాలనే విషయాలను అవగతం చేసుకునేందుకు ఆసక్తే పునాది.

బంధాలకు మధ్య తనను గురించి ఆలోచించడంకంటే, ఇతరులను గురించి ఆలోచించడం పట్ల అధికమైన ఆసక్తిని చూపిస్తుంటారు. దినపత్రికలు, టీ.వి.ఛానళ్ళలోని ముఖ్యమైన వార్తల కంటే, గుసగుసగా చెబుతుండే విషయాల పట్లే అధికమైన ఆసక్తిని కనబరుస్తుంటారు. జ్ఞాన సంపదకు సంబంధించిన విషయాలపట్ల ప్రజలు ఏమంతగా ఆసక్తిని చూపించడం లేదు. విద్యార్థినీ విద్యార్థులు జ్ఞానసంపద వెదుకులాటను ప్రేరేపించే క్విజ్ కార్యక్రమాలను చూసేందుకు ఆసక్తిని కనబరచడం లేదు. ఆకర్షణను, బంధాలను బ్రద్దలు చేసేవిధంగా చూపిస్తుండే టీ.వి. కార్యక్రమాలకు అధికమైన టి.ఆర్.పి రేటు లభిస్తోంది. ఈ ఆసక్తే సమాజంలో ప్రతిబింబిస్తుంటుంది. నిరంతర కృషి పట్ల ఆసక్తిని చూపిస్తుండే సమాజం పురోగమన దిశలో, కాలక్షేపంపట్ల అధికమైన ఆసక్తిని చూపిస్తుండే సమాజం పతన దిశలో పోతుండటాన్ని అడ్డుకునేందుకు కుదరదు.

ఆసక్తి అనేది అద్భుతమైన మంత్రపుతాళం. అది ఎన్నెన్నో బిగుసుకుపోయిన తలుపులను సులభంగా తెరిచేందుకు సాయపడుతుంటుంది. ఆసక్తి కలిగినవారే తెలియని విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. వరుసగా ప్రశ్నలను సంధిస్తుంటారు. ప్రతిభాపాటవాలను అభివృద్ధిపరుచుకోవడంలో, అనుకున్న పనిని ముగించడంలో తీవ్రమైన కృషిని చేస్తుంటారు.

సవాళ్ళను ఎదుర్కొనేందుకు, తెలియని కొత్త విషయాలను నేర్చుకునేందుకు సిద్ధంగా ఉంటుంటారు. ఇది ఋజువర్తనతో కూడిన ఆసక్తి. ఈవిధమైన ప్రవవర్తన, తను ఆసక్తిని చూపించే రంగంలో నిపుణునిగా మార్చేస్తుంటుంది. అత్యుత్తమ కార్మికుడు, అత్యుత్తమ పారిశ్రామికవేత్త, అత్యుత్తమ అధ్యాపకుడు, అత్యుత్తమ రాజకీయ నాయకుడు, అత్యుత్తమ శాస్త్రవేత్త, అత్యుత్తమ ఉపన్యాసకుడు అంటూ 'అత్యుత్తమ' అనే ప్రశస్తిని అందిస్తుంటుంది.

నిరాశావహమైన భావన మనలను వెనక్కి లాగుతుంటుంది. సామాజిక మాధ్యమాలలో అధిక సమయాన్ని వెచ్చిస్తుండే వ్యక్తుల సంఖ్య ప్రస్తుతం వయస్సు తేడాలు లేకుండా పెరుగుతూనే వస్తోంది. ఒక వ్యక్తి సగటున నాలుగు గంటల పాటు అంతర్జాలంలో గడుపుతున్నాడు. అమితాసక్తితో పలువురు చేస్తోన్న ఈ సమయ పెట్టుబడి, ఏ ఒక్క విషయాన్ని కొత్తగా నేర్చుకునేందుకు సాయపడటం లేదు. దానికి బదులుగా ఒక పనిపై ఉండాల్సిన శ్రద్ధాభక్తులను ఛిద్రం చేస్తోంది. ఏ విషయాన్నైనా అరగంటపాటు శ్రద్ధగా వినే, చూసే ఓపికను తగిస్తోంది. ఈవిధంగా మనస్సుకు, శరీరానికి చెడును కలిగించే విషయాలపై అధిక సమయాన్ని వెచ్చిస్తుండే మనుషులు, తమ జీవితంలో ముఖ్యమైన తరుణాలను కోల్పోతున్నారు. తమను అభిమానించేవారికి బాధింపులను ఏర్పరుస్తుంటారు.

ఆసక్తిగల వ్యక్తుల కార్యనిర్వహణను అంచనా వేసేందుకు ఒక సర్వేక్షణ నిర్వహించబడింది. దాని ప్రకారం, ఆసక్తిగల వ్యక్తులు చురుకుదనంలో ఉంటారని, ఏ విషయాన్ని అయినా నేర్చుకునేందుకు ముందుకొస్తుంటారని కనిపెట్టబడింది. సదరు వ్యక్తులు మానసిక ఒత్తిళ్ళ నుంచి బయటపడేందుకు ఆసక్తి ప్రక్కబలంగా ఉంటుందనే విషయాన్ని ఆ సర్వేక్షణ రూఢీ పరిచింది.

రవాణా సౌకర్యాలు. ఏమంతగా లేని భారతీయ చిన్న ద్వీపమైన రామేశ్వరంలో పుట్టిన అబ్దుల్ కలామ్‌గారికి చదువుపట్ల ఉన్న ఆసక్తే, ఆయనను ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తగా పురోగమించేందుకు తోడ్పడింది. చదువును మానేసేందుకు ఎన్నో విధాలైన అడ్డంకులు ఎదురైనప్పటికీ ఆయన యొక్క ఆసక్తే అన్ని అడ్డంకులను దాటుకునేవిధంగా చేసింది.

నేను, వ్యాపారంతో ఏమాత్రం సంబంధం లేని సాధారణమైన కుటుంబంలో పుట్టినవాడిని, అయినప్పటికీ 'వ్యాపారం చేయాలి' అని 13 యేళ్ళ ప్రాయంలోనే తీర్మానించుకున్నాను. నాలో రేకెత్తిన ఆసక్తే నన్ను వ్యాపారం వైపుకు మళ్ళించింది. వస్త్ర పరిశ్రమకు సంబంధించిన ప్రధానమైన విషయాలను పలు సంవత్సరాల పాటు దక్షిణ భారతదేశంలో వ్యాపారాన్ని చేస్తూ నేర్చుకున్నాను. నా 23 యేళ్ళప్రాయంలో రామ్‌రాజ్ కాటన్ సంస్థను ప్రారంభించాను. ఇవాళ 'రామ్‌రాజ్' అంటేనే 'పంచె' గుర్తుకొస్తుంటుంది. దీనికి వెనుక అపరిమితమైన ఆసక్తి, సుమారు 40 సంవత్సరాలకు పైబడిన నిరంతర కృషి ఉన్నాయి.

నేను పంచెల వ్యాపారంలోకి అడుగుపెట్టినప్పుడు తిరుప్పూరు ప్రాంతంలో వస్త్రాల ఎగుమతి వియజవంతంగా ఉన్నది. అందరూ ఆ వ్యాపారాన్నే చేయమని నాకు సలహాలను ఇచ్చారు. ''ఏ ఒక్కరూ పంచెలను కట్టుకోవడం లేదు. అటువంటప్పుడు నువ్వు పంచెలను ఏవిధంగా విక్రయిస్తావు?'' అంటూ నా ఆసక్తిని తగ్గించే మాటలనే అధికంగా వినవలసి వస్తుండేది. అయితే 'ఇదొక అవకాశం. ఇది నాకు తెలిసిన వ్యాపారం. ఇందులో ఓ కొత్త మార్కెట్‌ను నేను రూపొందించగలను'' అనే ఆసక్తితో రంగంలోకి దిగాను.

ఒకవేళ ఎగుమతి వ్యాపారంలోకి అడుగుపెట్టినట్లయితే. నేను ఒక గొప్ప ధనవంతునిగా ఉండివుండొచ్చు. అయితే డబ్బు మాత్రమే నా లక్ష్యం కాదు. 'చేనేత కార్మికులకు జీవనాధారాన్ని కల్పించాలి' అనే ఆసక్తే నన్ను ఈ రంగంలోకి అడుగుపెట్టే విధంగా చేసింది. ఆ మంచి భావనే నాకు విజయాన్ని అందించింది.

పంచెను నేను కొత్తగా కనిపెట్టలేదు. అది, కొన్ని వేల సంవత్సరాలకు ముందు మన పూర్వీకులు రుపొందించిన మొదటి వస్త్రం. మన సాంస్కృతిక గుర్తింపుగానున్న పారంపర్య వస్త్రం. దాని పట్ల ప్రజలు ఏమాత్రం ఆసక్తిని చూపించని పరిస్థితులలో దానిలోని ప్రత్యేకతలను చూపించి, విజయాన్ని అందుకునేందుకు వెనుకనున్న ప్రధాన కారణం, నా యొక్క ఆసక్తి. ప్యాకెట్ పెట్టిన పంచెలను శ్రమపడుతూ ధరించాల్సిన అవసరంలేకూడా అంటించుకునే వెల్‌గ్రో పంచెలు, చొక్కా రంగుకు తగిన విధంగా రంగులతో కూడిన బార్డర్ పంచెలు, పిల్లలకు ప్రత్యేకమైన పంచెలు అంటూ కొత్తదనాలను పరిచయం చేయడాన్ని మొదలుపెట్టినప్పట్నుంచి, వాడకందారులు అమితాసక్తితో రామ్‌రాజ్ కాటన్ ఉత్పత్తులను కొనుక్కుని ధరిస్తున్నారు.

దైనందిన జీవితంలో నేర్చుకునేందుకు, మన ప్రతిభాపాటవాలను అభివృద్ధి పరుచుకునేందుకు, ఆసక్తితో ఉన్నట్లయితే, జీవితం పరిపూర్ణతను పొందుతుంటుంది. కాబట్టి, ఆసక్తిని మన మనస్సులో ఆరని దీపంలాగ పెట్టుకుందాము. ఆసక్తే మన పురోగతికి ప్రక్కబలమనే విషయాన్ని అవగతం చేసుకుని విజయ శిఖరాలను చేరుకునే మార్గాలను, మీ చేతులలోనున్న ఈ నెల 'ఆసక్తి' ప్రత్యేక సంచిక సూచిస్తోంది.

The Culturepreneur

గురుకృప

సర్వేజనా సుఖినోభవంతు!

కె.ఆర్. నాగరాజన్

వ్యవస్థాపకులు

రామ్‌రాజ్ కాటన్

మీ మనస్సులో ఉన్నదా ఆసక్తి?

ఒక బాలుడు ఆసక్తితో వయోలీన్‌ను వాయించడాన్ని నేర్చుకున్నాడు. ప్రతిరోజూ శిక్షణ తరగతికి వెళ్తుంటాడు. ఇంటికి చేరుకోగానే వయోలీన్‌ను వాయిస్తుంటాడు. భవిష్యత్తులో తను ఒక అత్యుత్తమ వయోలీన్ విద్వాంసునిగా మారిపోతాననుకుంటూ కలలు కంటూవుండేవాడు.

ఒకరోజు అతను ఉంటోన్న నగరంలో ఒక సంగీత కార్యక్రమం. దేశంలో గొప్ప వయోలీన్ విద్వాంసుడు ఆ కార్యక్రమములో వయోలీన్‌ను వాయించేందుకు వచ్చాడు. ఆ కార్యక్రమానికి వెళ్ళిన సదరు బాలుడు, ఆయన వాయిస్తోన్న తీయనైన వయోలీన్ సంగీతాన్ని వింటూ పారవశ్యంలో మునిగిపోయాడు. కార్యక్రమం ముగియగానే, ఆ విద్వాంసుడు బస చేసిన విడిదికి తను వయోలీన్‌తోపాటు వెళ్ళాడు. ఎక్కువసేపు వేచియున్న తదనంతరం ఆ విద్వాంసుడిని కలుసుకుని నమస్కరించాడు.

''విషయమమేమిటి?'' అని ఆయన ప్రశ్నించగా, ఆ బాలుడు, ''భవిష్యత్తులో నేను వయోలీన్ విద్వాంసునిగా మారాలనుకుంటున్నాను. నేనిప్పుడు, మీ ముందు కొన్ని నిముషాలపాటు వయోలీన్‌ను వాయిస్తాను. నా కల సరైనదేనా, లేకపోతే నేను వయోలీన్‌ను నేర్చుకోవడం, నా సమయాన్ని వృథా చేసినట్లు అవుతుందా అనే విషయాన్ని మీరు చెబుతారా?'' అంటూ సవినయంగా అభ్యర్థించాడు.

ఆయన సమ్మతిని తెలియజేయగానే, ఆ బాలుడు వయోలీన్‌ను వాయించడాన్ని మొదలుపెట్టాడు. 'దేశంలో అత్యుత్తమ వయోలీన్ విద్వాంసుని ముందు వయోలీన్ వాయిస్తున్నాము' అనే భావన అతనితో ఆందోళనను రేకెత్తించింది. అయినప్పటికీ, వయోలీన్‌ను వాయించాడు. ఇప్పటివరకు తను వాయించిన సంగీతానికంటే, ప్రస్తుతం తను చాలా చక్కగా వయోలీన్ వాయించినట్లుగా భావించిన ఆ బాలుడు, వయోలీన్‌ను నిలిపివేసి, ఆ సంగీత విద్వాంసునివైపు చూశాడు. ఆయన వదనంలో ఏమరుపాటును వ్యక్తీకరిస్తూ, పెదవులను విరిచి, ''ఒకరకంగా వాయిస్తున్నావు. అయితే నీలో ఆసక్తి అనేది నిప్పులాగ జ్వలించడం లేదు. అది లేకపోయినట్లయితే, నువ్వు ప్రతిభావంతమైన వయోలీన్ విద్వాంసునిగా మారేందుకు కుదరదు'' అని చెప్పి, లేచి వెళ్ళిపోయాడు.

వేదనాభరితమైన మనస్సుతో ఆ బాలుడు ఇంటికి చేరుకున్నాడు. ప్రతిరోజూ ఎంతో ఆసక్తితో వాయిస్తుండే వయోలీన్‌ను అటకపైన పెట్టేశాడు. ''ఇకపై నేను వయోలీన్ జోలికే వెళ్ళను'' అంటూ తన తల్లిదండ్రులకు చెప్పాడు. తండ్రి చేస్తోన్న వ్యాపారాన్ని అప్పట్నుంచే గమనించడాన్ని మొదలుపెట్టాడు. సెలవురోజులలో అక్కడికి వెళ్ళడాన్ని అలవాటు చేసుకున్నాడు. కాలగమనంలో అతనికి కొంచెం కొంచెంగా వ్యాపార మెలకువలు అలవాటైపోయాయి. తన తండ్రి చేస్తోన్న వ్యాపారాన్ని విస్తృత

పరిచినట్లయితే, బాగా సంపాయించే అవకాశం ఉన్నదనే విషయాన్ని గ్రహించాడు. ఆసక్తితో ఆ పనిని మొదలుపెట్టాడు. అనుభవశాలియైన అతని తండ్రే ఆశ్చర్యపడేవిధంగా కృషి చేశాడు. కొన్ని సంవత్సరాలలో ఆ ప్రాంతంలో గొప్ప పారిశ్రామికవేత్తగా మారిపోయాడు.

ఒకరోజు విమానాశ్రయంలో ఆ సంగీత విద్వాంసుడిని చూశాడు. ఆయన దగ్గరకు వెళ్ళి తనను పరిచయం చేసుకున్నాడు. ''మంచిదే జరిగింది, మీరు నన్ను మా వ్యాపారంలో పురోగమించేవిధంగా చేశారు. మీ యొక్క అభిప్రాయాన్ని విన్న తరువాత నేను అభిమానించే వయొలీన్‌ను అటకపైకి విసిరేశాను. అప్పుడు నాకు అది మానసికవేదన కలిగించింది. అయితే, నేను ప్రస్తుతం పారిశ్రామికవేత్తగా మారడానికి అదే ప్రధాన కారణం. అయితే, నేను వయొలీన్ వాయించడాన్ని చూసి, నాకు దాని పట్ల శ్రద్ధ లేదనే విషయాన్ని మీరు ఎలాగ కనిపెట్టారు?'' అని అడిగాడు.

ఆ సంగీత విద్వాంసుడు అతనివైపు చూస్తూ, ''నేను అందరికీ ఈవిధముగానే చెబుతుంటాను. నిజమైన ఆసక్తి కలిగినవారు వయొలీన్‌ను విసిరివేయరు. నా అభిప్రాయాన్ని పట్టించుకోకుండా వయొలీన్‌ను వాయిస్తూనేవుంటారు. నీకు వయొలీన్ ఒక కోరికగా మాత్రమే ఉన్నది. నీ ఆసక్తి మాత్రం వ్యాపారంలోనే ఉన్నది''అంటూ వివరించాడు.

ఆసక్తి అనేది మిమ్మల్ని మీరే అవగతం చేసుకునే విషయం. ఆత్మపరిశీలన చేసుకుని, మీరు దేనిని జీవనాధారంగా భావిస్తున్నారనే విషయాన్ని గ్రహించాలి. కొంతమంది ఆ విషయాన్ని చాలా చిన్న వయస్సులోనే గ్రహిస్తుంటారు. కొంతమందికి జీవితపు చివరిదశలోనే ఈ విషయం అవగతమవుతుంటుంది. 'నాకు దేనిపట్ల ఆసక్తి అనే విషయాన్ని ఏవిధంగా కనిపెట్టడం?'అనే ప్రశ్నకు తగిన జవాబును కనిపెట్టడం చాలా కష్టం. అయితే కొన్ని విషయాలను చేసినట్లయితే, దానిని కనిపెట్టవచ్చు.

❖ భద్రతా వలయాన్ని దాటుకుని బయటపడి పలు విషయాలను చేసి చూడండి. అయితే దేనిలో తగిన అవగాహన లేకుండా అడుగుపెట్టవద్దు. కొత్త కొత్త పనులను లేక వ్యాపారాలను చేస్తున్నప్పుడు, మీరు దేనిని ఆసక్తిగా చేయగలుగుతున్నారనే విషయం అవగతమవుతుంటుంది. దానిని పాటించండి.

❖ దేనిని చేసినప్పటికీ ఇష్టపడుతూ చేయండి. 'మనం దేనిని వెదుకుతున్నాము'అనే విషయంలో సందిగ్ధత ఉన్నప్పటికీ, ఏ పనినైనా ఆసక్తితో చేయండి. ఆవిధంగా చేస్తున్నప్పుడు, ఏ విషయం మిమ్మల్ని వెనక్కి లాగుతుందనే విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

❖ ఒక పనిని చేస్తున్నప్పుడు, 'ఇది మనకు తగదు' అని అంతరాత్మ చెప్పినట్లయితే, ఆ తరువాత సదరు పనిని చేసేందుకు ప్రయత్నించవద్దు. వెంటనే ఆ పని నుంచి బయటపడండి. సమయం వృథాకావడం, డబ్బులను కోల్పోవడం అనేది ఉండదు. మీరు ఇష్టపడే ఇంకొకపనిని త్వరితంగా ముగించేందుకు కుదురుతుంది.

❖ చేసే పనిని పూర్తిగా నేర్చుకోండి. కొన్ని కొన్ని విషయాలను నేర్చుకుంటున్నప్పుడు మానసిక తృప్తి లభిస్తుంటుంది. దానిని చేస్తున్నప్పుడు సంతోషానందాల్లో మునిగిపోవడం జరుగుతుంటుంది. ఒక పనిని సంతోషానందాలతో, మానసిక తృప్తితో చేస్తున్నప్పుడు, అది మీకు ఇష్టమైన పనిగా మారిపోతుంది.

❖ 'ఈ వయస్సుకి పైబడి నేర్చుకోవడమా?', 'ఇప్పుడు దీనిని కొత్తగా చేయడమా?' అంటూ ఎట్టి పరిస్థితులలో వెనక్కి తగ్గొద్దు. ఒక పనిని లేక వ్యాపారాన్ని కొత్తగా చేయడానికి వయస్సో లేక వేరే ఏదో ఒక విషయం అడ్డుగోడ కాదు. మీకు దేనిపట్ల ఆసక్తి ఉన్నదనే విషయాన్ని గ్రహించడం అనేది ఇంచుమించు మిమ్మల్ని మీరే కనిపెట్టినట్లన్నమాట.

ఒక బాలుడు క్రికెట్ శిక్షణ మైదానానికి చేరుకున్నాడు. ఆ బాలుడికి స్పీడ్‌బౌలర్‌గా మారాలని ఆశ. కొన్ని నెలల పాటు శిక్షణను పొంది, ఆసక్తితో తన ప్రతిభను అభివృద్ధి పరుచుకున్నాడు. శిక్షణ సమయంలో కొన్నికొన్నిసార్లు బ్యాటింగ్ కూడ చేయాలి. ఆవిధముగా తను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, శిక్షకుడు అతడిని గమనించాడు. ఆ బాలుడి స్టైల్ ఆ శిక్షకుడిని ఆశ్చర్యంలో ముంచేసింది. ''నువ్వు బౌలింగ్ చేయలేవు. నువ్వు బ్యాటింగ్ చెయ్''అని చెప్పాడు. ఆ బాలుడు ఏమరుపాటుకు గురైనప్పటికీ, శిక్షకుడు చెప్పిన విషయాన్ని పాటించాడు. ఆవిధంగా తను చక్కగా బ్యాటింగ్ చేయగలననే విషయం ఆ బాలునికి అర్థమయ్యింది. 'క్రికెట్‌పట్ల తన ఆసక్తి, కేవలం బౌలింగ్ మాత్రమే కాదు'అనే విషయాన్ని అవగతం చేసుకున్నాడు.

ఆ బాలుడే తదనంతర కాలంలో ఏ ఒక్కరూ చేయలేని స్థాయికి కొన్ని సాధనలను చేశాడు. 'క్రికెట్ దేవుడు' అంటూ పేరుప్రఖ్యాతులను పొందాడు. అవును, ఆనాటి బాలుడే, ఈనాటి సాధకుడైన సచిన్ టెండూల్కర్. తన యొక్క ఆసక్తే ఆయనను 'భారతరత్న'బిరుదు స్వీకరించే స్థాయికి పురోగమించే విధముగా చేసింది. మీ యొక్క లక్ష్యాలను ఆసక్తి తోడ్పాటుతో సాధించండి. ●

ఆసక్తి అంటే ఇదే!

ఉద్యోగం, వ్యాపారం, పరిశ్రమ, చదువు అంటూ ఏదైనప్పటికీ, ఒక పనిని మీరు ఆసక్తితో చేస్తున్నారనేదానికి అర్థం ఏమిటి? ఆ పనిని మీరు ఆసక్తితో చేస్తున్నారు. ఆ పని గురించి తలుచుకుంటేనే మీలో అమితమైన పారవశ్యం పొంగిపొర్లుతుంటుంది. అత్యుత్సాహంతో దానిని గురించి అలసట లేకుండా మాట్లాడుతుంటారు. ఆ పనిని ఎంతసేపు అయినప్పటికీ చేసేందుకు సంసిద్ధంగా ఉంటుంటారు. ఆ విషయమై మీకు అలసటే ఉండదు.

పని చేసేందుకు ఎంతటి ఉత్సాహంతో వస్తుంటారో, అదే చురుకుదనంతో ఇంటికి చేరు కుంటుంటారు. మరుసటిరోజు ఉదయం నిద్ర లేస్తున్నప్పుడే, 'ఎప్పుడు పనికి బయలు దేరాలి?'అనే ఆతృత ఏర్పడుతుంటుంది. ఆ పనిలో ఎటువంటి సమస్యలు ఎదురైనప్పటికీ, ఏమాత్రం వెనక్కి తగ్గరు. నిరంతర ప్రయత్నాలను చేస్తూనేవుంటారు. మీరు దేనినైతే అత్యంత ఉత్తమంగా చేయగలుగుతుంటారో, దేనిని చేస్తున్నప్పుడు సంతోషానందాలు, మానసికతృప్తి లభిస్తుంటాయో, ఆ విషయం పట్ల మీకు అమితాసక్తి.

అభిరుచే కారణం!

కొంతమందికి వ్యాయామశాలకు వెళ్ళి శరీరాన్ని చక్కగా ఉంచుకోవాలనే ఆసక్తి, కొంతమందికి రకరకా లైన కారులను కొనుక్కుని ప్రయాణం చేయాలనే ఆసక్తి, కొంతమందికి రక్షణసైన్యంలో చేరి దేశానికి రక్షణ కల్పిస్తూ, అవసరమైతే ప్రాణత్యాగం చేయాలనే ఆసక్తి...ఈవిధంగా ఒక్కొక్కరి యొక్క అభిరుచి ఒక్కొక్కవిధంగా ఉంటుం టుంది. ఆసక్తి అనేది ఒకరికి సహజసిద్ధంగా కలుగుతుం టుంది. ఒక పనిని నేర్చుకోవచ్చు, అయితే దానికి సంబం ధించిన ఆసక్తిని నేర్చుకునేందుకు కుదరదు. 'ఇదే నీ యొక్క ఆసక్తి'అంటూ ఎవ్వరూ కలల్లో కనిపించి చెప్పరు.

ఎటువంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ, ఒక పనిని చేసేందుకు తగిన సమయాన్ని మనం కేటాయించి నప్పుడు, ఆ పని పట్ల మనకు అమితాసక్తి ఉన్నదని అర్థం. 'తరువాత చూసుకుందాం' అంటూ ఆ పనిని వాయిదా వేయడం లేదు కదా! దానిని చేసేందుకు ఎటువంటి సమస్యలనైనా మనం ఎదుర్కొనేందుకు సిద్ధముగా ఉన్నామా? 'దీనిని చేద్దామా? వద్దా?' అనే సందిగ్ధత తలెత్తడం లేదు కదా? అదే మన అభిరుచికి తగిన పని.

అలారమ్ లేకుండానే...

ఆసక్తితో ఒక పనిని చేస్తున్నప్పుడు, ప్రాతఃకాలాన్నే అలా రమ్ శబ్దం లేకుండానే మీరు నిద్ర లేస్తుంటారు. మీ లక్ష్యం ఏమిటి? చేయాల్సిన పనులు ఏమిటనే విషయాలను నోటు పుస్తకంలో వ్రాసిపెట్టుకోవలసిన అవసరం లేకుండా మీకు గుర్తు ఉంటుంటుంది. అనవసరమైన కాలక్షేపాలతో మీ సమ యాన్ని వృథా చేసుకున్నట్లయితే, మీ మనస్సులో అపరాధ భావన తలెత్తుతుంటుంది. పనులను ఋజువర్తనతో, అదే సమయంలో వేగంగా చేస్తుంటారు. మీ పనికి సంబంధించిన అన్ని విషయాలు, మీ మనస్సులో పదిలమై ఉంటుంటాయి. తత్ఫలితంగా ప్రతి విషయంలో మీకు స్పష్టత ఉంటుంది.

మిమ్మల్ని మార్చేస్తుంది!

విసుగుగా అనిపిస్తుండే మీ జీవితాన్ని ఆసక్తికరముగా మార్చేస్తుండేది, ఆసక్తితో కూడిన మీ యొక్క పనులే! నిరాశావహమైన సందర్భాలలో కూడ మీ మనస్సులో ఆశా వహమైన భావనలను రేకెస్తుండేది మీ యొక్క ఆసక్తే! పని చేసేందుకు ఇష్టంగా లేకపోయినప్పటికీ, మీచేత కఠోర శ్రమను చేయిస్తుండేది సదరు ఆసక్తే! మీ యొక్క కోరికల పట్టికను, కాలక్షేపాలను తలక్రిందులుగా మార్చేస్తుండేది కూడ మీ యొక్క ఆసక్తే! అది మిమ్మల్ని పూర్తిగా మార్చేస్తుం టుంది. పురోగమనం వైపుకు నడిపిస్తుంటుంది.

అది మాత్రమే కాదు!

''ఆసక్తి అనే విషయాన్ని పలువురు పూర్తిగా అర్థం చేసుకోవడం లేదు'' అని కెవిన్ హాల్ అనే రచయిత అభిప్రాయం. ఒక పనిని అపరిమితమైన అతృతతో చేస్తుండటం, దానిని అమితంగా ఇష్టపడుతుండటం మాత్రమే ఆసక్తికి సంబంధించిన ప్రధాన విషయమని భావిస్తుంటాము. కానీ, ఆసక్తి అనేది దానిని మించిన విషయం. మీరు ఇష్టపడుతుండే ఒక విషయాన్ని చేసేందుకు ఎటువంటి కష్టాలనైనా భరించేందుకు సిద్ధంగా ఉన్నారా? అలాగైతే, మీరు 100 శాతం ఆసక్తితో ఉన్నట్లుగా అర్థం.

మీకు అరుణిమా సిన్హా గారు గురించి తెలిసి వుండొచ్చు. వాలీబాల్ క్రీడాకారిణి. 22 యేళ్ళ ప్రాయములో రైల్లో ప్రయాణిస్తున్నప్పుడు, దోపిడీ దొంగలు ఆమెపై దాడి చేసి, రైల్లో నుంచి బయటకు త్రోసి వేశారు. ఆ ప్రమాదంలో ఆమె, తన రెండు కాళ్ళను కోల్పోయింది. అయితే, ఆ తరువాత ఆమె కృత్రిమ కాళ్ళను తగిలించుకుని ఎవరెస్ట్ శిఖరాన్ని ఆరోహణ చేసింది. కాళ్ళు చక్కగా ఉండేవారే ఎవరెస్ట్ శిఖరాన్ని చేరుకోవడమనేది చాలా కష్టమైన విషయం. అయితే, అరుణిమా సిన్హా అన్నింటినీ దాటుకుని ఆ సాధనను చేయడం జరిగింది. ఆ తదనంతరం ఇతర ఖండాలలో అత్యంత ఎత్తైన మూడు పర్వతశిఖరాలను ఆరోహణ చేసింది. ప్రస్తుతం దివ్యాంగులైన చిన్నారులకు ఆటల పట్ల ఆసక్తిని కలిగించేందుకు, వారి పురోగతి కోసం ఒక అకాడెమీని నిర్వహిస్తోంది.

ఎన్నో కష్టనష్టాలను దాటుకుని, మీరు చేసే ఒక పని మిమ్మల్ని సంతోషానందాలలో ముంచేస్తోందా? మానసిక తృప్తిని పొందుతున్నారా? అయితే అదే మీ యొక్క ఆసక్తి. ఆ ఆసక్తే మిమ్మల్ని విజయశిఖరాలకు చేరవేస్తుంటుంది.

మరలా మరలా ఒకే పని!

మీ యొక్క మానసిక స్థితి మీ జీవితాన్ని ఏవిధంగా మార్చివేస్తుంటుంది? 'The Expectation Effect : How your Mindset can Transform your Life' అనే గ్రంథాన్ని వ్రాసిన డేవిడ్ రాప్సన్ ఈ విషయాన్ని గురించి వివరిస్తున్నాడు. రచయిత కావాలనేది ఆరేళ్ళప్రాయంలో ఆయన యొక్క కల. ఆవిధంగానే రచయితగా కీర్తిప్రతిష్టలను పొందేడు. ఆయనకు నచ్చిన పనిని, ఆయన చేయడం జరిగింది. అయినప్పటికీ, ఆ పనిపట్ల ఆసక్తిని తగ్గించిన పలు సంభవాలు ఆయన జీవితంలో ఎదురయ్యాయి.

''మీరు 25 యేళ్ళలోపు ఏదో ఒక పనిని లేక వ్యాపారాన్ని చేయాలని మొదలుపెడుతుంటారు. 60 యేళ్ళ వరకు, కొంతమంది జీవితాంతం దానినే చేయవలసి వుంటుంది. నచ్చిన పనే అయినప్పటికీ, ఒకే పనిని మరలా మరలా పలు సంవత్సరాలపాటు చేయడం వలన విరక్తి భావన ఎదురవుతుంటుంది. గుండె చక్కగా పనిచేస్తున్నదా? లేదా? అనే విషయాన్ని పరీక్షించేందుకు ట్రెడ్ మిల్ పరిశోధనలను చేస్తుంటారు. కొన్ని నిముషాలపాటు ఆ యంత్రంపై పరుగులు పెట్టాలి. అయితే జీవితపర్యంతం ఆ యంత్రంపై పరుగులు పెట్టేందకు కుదురుతుందా? దానిపైనుంచి కిందికి దూకి ఏదైనా చేద్దామా? అనే భావన తలెత్తుతుంటుంది. జీవితంలో ఆసక్తికరమైన ఒక పనిని చేస్తున్నప్పుడు, అది మీకు అందించే మంచి ఫలితాలను గురించి ఆలోచించి చూడండి. ఆవిధమైన మానసికస్థితే మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంటుంది''అని చెబుతున్నాడు డేవిడ్ రాప్సన్.

మీ యొక్క ఆసక్తిని వెంబడించండి!

తన యొక్క మంత్రివర్యులు మరియు సైనికదళ పతులతో కలసి వేటాడేందుకు అడవికెళ్ళాడు ఒక మహారాజు. పులి, చిరుతపులి, దుమ్ములగొండి (హైనా) వంటి క్రూరమృగాలు తిరుగాడుతుండే అడవి అది. మట్టిదారిలో గుర్రాలపై వెళ్తున్నప్పుడు ఆ మహారాజు ఒక విచిత్రమైన దృశ్యాన్ని చూశాడు. అడవిలో ఒక చెట్టుకు బాణము గుచ్చుకుని ఉంది. చెట్టుపైన గుండ్రంగా గీయబడిన లక్ష్యం యొక్క కేంద్రములో ఖచ్చితంగా ఆ బాణం గుచ్చుకునివుంది.

ఇంకా ముందుకు వెళ్ళినప్పుడు, ఇంకొక పెద్ద చెట్టుపై అదేవిధంగా బాణం గుచ్చుకుని ఉంది. ఆ బాణం కూడ ఖచ్చితంగా లక్ష్యం యొక్క కేంద్రభాగంలో గుచ్చుకుని ఉంది. ఇంకా ముందుకు వెళ్ళే కొలదీ పలు చెట్లకు ఆవిధంగా బాణాలు గుచ్చుకుని ఉండటాన్ని చూసి విభ్రాంతికి లోనయ్యాడు. ''గురి తప్పకుండా బాణాన్ని సంధించే ఒక వీరుడు ఈ అడవిలో ఉన్నాడు. అతడిని కనిపెట్టి మన దళంలో అతనికి ముఖ్యమైన పదవిని అందివ్వాలి''అంటూ ఆ మహారాజు సైన్యాధ్యక్షునికి ఆనతిచ్చాడు. సైన్యాధ్యక్షుడు తలాడించాడు.

అతడిని కనిపెట్టడం ఎలాగ? కొంచెం దూరానికి వెళ్ళగానే వారికే జవాబు దొరికింది. 15 యేళ్ళ బాలుడు చేతుల్లో విల్లును పట్టుకుని నిలబడివున్నాడు. అతని ప్రక్కనున్న చెట్టుకు కూడ అదేవిధంగా బాణం గుచ్చుకుని ఉంది, లక్ష్యం యొక్క కేంద్రభాగంలో. 'ఈ పిల్లవాడా ఈవిధంగా గురిపెట్టి బాణాలను సంధించాడు?' అనుకుంటూ ఆ మహారాజు నమ్మలేకపోయాడు. ఆశ్చర్యముతో ఆ బాలుని దగ్గరకు వెళ్ళి, ''ఈ విద్యను ఎలా నేర్చుకున్నావు?'' అని అడిగాడు. అందుకు ఆ బాలుడు, ''ఇది పెద్ద విషయమేమీ కాదు. ముందుగా నేను బాణాన్ని సంధించి, అది గుచ్చుకున్న తరువాత అక్కడ లక్ష్యం యొక్క చిహ్నాన్ని గీస్తుంటాను''అని వివరించాడు.

తమ లక్ష్యాన్ని గురించి, తమకు ఏ విషయంపట్ల ఆసక్తి ఉన్నదనే విషయాన్ని వెదుకుతుండే పలువురు ఈవిధంగానే ఉంటుంటారు. పలు విషయాలను వెదుకుతూ తెలుసుకోకుండా, పలు పనులను చేయకుండా, ఏదో ఒక దానిని అనుసరిస్తుంటారు. 'ఈ విషయంపైనే మనకు ఆసక్తి'అని తీర్మానించుకుంటుంటారు. బాణాన్ని సంధించి, దానిపై లక్ష్యం గుర్తును చిత్రిస్తుండే ఆ బాలునివంటివారు ఈ వ్యక్తులు. ఇటువంటి వ్యక్తులు చివరి వరకు తమ ఆసక్తిని గురించి తెలుసుకోకుండా పురోగమించడమనేది జరుగదు.

మీలోనున్న నేర్చుకోవాలనుకుంటుండే అగ్నిజ్వాలను గురించి అవగతం చేసుకుని, అది చూపించే కాంతిమార్గంలో వెంబడించాలి. లక్ష్యాన్ని చేరుకుని, విజయశిఖరాన్ని చేరుకునేందుకు ఇదే సరైన మార్గం. 'ఇందుకోసమే మనం జన్మించాము. మన జీవితలక్ష్యం ఇదే' అనే విషయాన్ని అప్పుడు మాత్రమే అవగతం చేసుకుంటుంటాము.

ఆవిధంగా మీ ఆసక్తిని వెంబడిస్తున్నప్పుడు క్రింది విషయాల్ని మరువరాదు :

◆ మీ ఆసక్తి ఈ సమాజంతో కలగలసిపోతుండాలి. ప్రభుత్వచట్టాలకు తగిన విధంగా ఉండాలి. ఇతరులను ఇబ్బంది పెట్టేవిధంగా ఉండకూడదు. ప్రస్తుతం ఎంతోమంది టీనేజ్ పిల్లలు బైక్ రేస్ పట్ల పిచ్చిపట్టినట్లుగా తిరుగాడుతున్నారు. జాతీయ రహదారిలో రేస్‌లో పాల్గొన్నట్లుగా అత్యంత వేగంతో తారుమారుగా

నడిపి ప్రమాదానికి గురైన యువకులను గురించి వింటుంటాము. రహదారి అనేది ప్రజల రవాణా సౌకర్యం కోసం ఏర్పాటు చేయబడినది. 'నాకు బైక్ రేస్ అంటే చాలా ఇష్టం'అనుకుంటూ రహదారులపై చట్టవిరుద్ధంగా, విపత్కరమైన వేగంతో వాహనాలను నడపటం తప్పు. నాకు సంగీతం పట్ల అమితమైన ఆసక్తి అని అర్ధరాత్రిపూట సంగీత అభ్యాసాన్ని చేస్తూ చుట్టుప్రక్కలనున్నవారి నిద్రకు భంగం కలిగించడం తప్పు.

◆ మీ యొక్క ఆసక్తి, ఇతరుల అవసరాలతో పొంతనను కలిగివుండాలి. 'నేను అంతర్జాతీయ స్థాయిలో చిత్రాలను చిత్రీకరిస్తాను'అనే గర్వాతిశయంతో చిత్రాలను చిత్రించి, ఏదో ఒక కుగ్రామంలో పెట్టినట్లయితే, వాటిని విక్రయించేందుకు కుదరదు. 'నాకు హోటల్ బిజినెస్ అంటే అమితమైన ఆసక్తి'అనుకుంటూ ఏమంతగా జనసంచారంలేని ప్రాంతంలో హోటల్‌ను ప్రారంభించినట్లయితే, నష్టాలలో మునిగిపోవలసి వస్తుంది. ఎక్కడైతే అవసరం ఉన్నదో, అక్కడే మీ యొక్క ఆసక్తిని కార్యరూపంలోకి తీసుకునిరావాలి. చెప్పాలంటే, మన ఆసక్తి, ఎదుటివారికి విలువైనదిగా కనిపించాలి.

◆ ఆసక్తితో మీరు చేసే పనుల ద్వారా ఇతరులకు కొంత ఫలితం లభించాలి. అప్పుడే ఆ పనికి సంబంధించి ఇతరుల యొక్క సాయాలు, ఆదరణ లభిస్తుంటాయి. ఆవిధంగా ఆదరణ లభించినప్పుడే ఆ యా పనులలో విజయాలను సాధించేందుకు కుదురుతుంది. ఉదాహరణకు ఎంతో దూరానికి వెళ్ళి కోనుక్కోవలసిన ఒక వస్తువును, ఒక కుగ్రామంలో ఒకరు విక్రయించడాన్ని మొదలుపెడితే, ఆ వస్తువును కొనుక్కునేందుకు పలువురు వస్తుంటారు. న్యాయమైన ధరకు, నాణ్యతతో ఆ వస్తువు లభించినట్లయితే, బహుజనాదరణ లభిస్తుంది. ఆ వ్యాపారం వృద్ధి చెందుతుంది.

◆ మీకు ఏ విషయం పట్ల ఆసక్తి ఉంటుందో, దానిని ఉపయుక్తమైనదిగా చేసుకోవాలి. కంప్యూటర్ ప్రోగ్రామ్ మరియు మొబైల్ యాప్‌లలోని తప్పులను కనిపెట్టగలిగే నిపుణులు ఉన్నారు. ఆ యా లోపాలను కనిపెట్టి, 'ఎవ్వరూ కనిపెట్టని లోపాన్ని నేను కనిపెట్టాను' అని గర్వాతిశయంతో భుజాలను తట్టుకోవడంలో ఎటువంటి ఫలితం ఉండదు. ఈ విషయాన్ని సంబంధిత సంస్థకు తెలియజేసి, దానిని సరిచేయించడమే ఉపయుక్తమైనపని. ఈవిధంగా లోపాలను కనిపెట్టి, సరిదిద్దగల నిపుణులకు పలు సంస్థలు పెద్ద మొత్తంలో ఫీజును చెల్లిస్తుంటాయి. ఒక ఆసక్తిని ఉపయుక్తమైనదిగా చేయడం అంటే ఇదే!

◆ ఒక పని పట్ల మనం చూపించే ఆసక్తి అనేది వెనువెంటనే మనకు డబ్బులను లేక కీర్తిప్రతిష్టలను అందించాలని ఎదురుచూడకూడదు. మారథాన్ పరుగు పందెంలో పాల్గొనే క్రీడాకారులందరూ లక్ష్యం వరకు పరుగులు పెట్టేందుకు కుదరడం లేదు. ఆసక్తి గలవారు మాత్రమే ఆ లక్ష్యాన్ని చేరుకుంటుంటారు. మీలాగానే ఒక పనిని ప్రారంభించిన పలువురు ఒకానొకదశలో అలసటతో తొలగిపోతుండవచ్చు. మీరు ఆవిధంగా బయటపడకుండా కార్యనిర్వహణ చేయిస్తుండేది మీ యొక్క ఆసక్తే. ప్రారంభదశలో కష్టంగా అనిపించినప్పటికీ, 'ఈ తేదీలోపు సాధించాలి'అనే లక్ష్యంతో పురోగమించండి.

◆ అపజయమో, క్లిష్టమైన సమస్యలో ఎదురుపడుతున్నప్పుడు పలువురు వెనక్కి తగ్గుతుంటారు. ఆవిధంగా వెనక్కి తగ్గకుండా ముందుకు దూసుకుని వెళ్ళగలిగే శక్తిని మన ఆసక్తే, మనకు అందిస్తుంటుంది. 'ఈ పనిని నేను చేయలేను'అని భావిస్తూ, సోమరితనంతో పడుకుని ఉండిపోవడానికీ, 'ఇంతగా ప్రయత్నించినప్పటికీ, దీనిని చేయలేకపోయామే! దీనిని ఏవిధంగా చేయాలి?'అని ఆలోచిస్తూ అలసటతో పడుకుని ఉండటానికీ మధ్య చాలా తేడా ఉంది. సదరు తేడాను ఒకరికి ఆసక్తే అందిస్తుంటుంది. ఈ విషయాన్ని అవగతం చేసుకుని పురోగమించాలి. ●

ప్రతిరోజూ చెప్పండి!

చలన చిత్రాలలో ఏదో ఒక పాత్ర 'నేను ఇలాగ మారిపోతాను', 'అలాగ మారిపోతాను' అని మాటిమాటికీ చెప్పడాన్ని చూస్తుంటాము. ఇది హాస్యభరిత సన్నివేశం కాదు! మాటి మాటికీ చెబుతున్నందువలన ఆ మంత్రజాలం పదం మనస్సుకు మార్గనిర్దేశం చేస్తుంటుంది. టాన్ సుల్వాన్ అనే మేనేజ్‌మెంట్ గురువు దీనిని 30 సంవత్సరాలుగా చేస్తున్నాడు. ఒక్కొక్క రోజు, ఉదయాన్నే, ఆరోజు ఆయన సాధించాల్సిన లక్ష్యాన్ని వ్రాసి చూసుకుంటుంటాడు. ఆ విషయాన్ని మనస్సులో బలంగా ముద్రించుకుని, ఆరోజు పనులను మొదలుపెడుతుం టాడు. ''మన కండరాలు బలపడేందుకు ప్రతిరోజూ శారీరక వ్యాయామాన్ని చేస్తున్నాము. అదేవిధంగా మనస్సు బలపడేందుకు ఈవిధంగా చేయాలి. ప్రతిరోజూ ఈవిధంగా చేస్తున్న ప్పుడు, మనం ఆసక్తిగా చేసే పనిలో విజయం తథ్యం'' అని చెబుతున్నాడు టాన్ సుల్వాన్.

గుర్తించడం ఎలాగా?

మీకు ఏ విషయం పట్ల అధికమైన ఆసక్తి అనే విషయాన్ని గుర్తించడం ఎలాగ? ఊరకనే కూర్చుని ఒక్కొక్క పనిని గురించి ఆలోచించినందువలన ఎటువంటి ఫలితం ఉండదు. మీ వలన కుదిరే పలు విధాలైన పనులను చేసి చూడండి. కొన్ని పనులను చేయడం ద్వారా సంతోషంలో మునిగిపోవడం జరుగుతుంటుంది. కొన్ని పనులను చేసేందుకు కష్టంగా ఉంటుంది. కొన్ని కొన్ని పనులు హాస్యభరితంగా ఉంటుంటాయి.

కొన్ని పనుల వలన శరీరం అలసిపోతుంటుంది, కొన్ని పనుల వలన మనస్సు వేదనాభరితమై పోతుంటుంది. కొన్ని కొన్ని పనులను చేస్తున్నప్పుడు, 'ఇదొక పనా?' అంటూ ఆ పనిని గురించి తక్కువగా అంచనా వేయడం జరుగుతుంటుంది. వీటన్నింటినీ దాటుకుని ఎన్ని గంటలపాటు పని చేసినప్పటికీ, అలసట చెందకుండా, ఇంకా చేయా లనే ఉత్సుకతను అందించినది ఏమిటనే విషయాన్ని పరిశీలించండి. సదరు పనిని ఇతరులకంటే మీరు అత్యుత్తమంగా చేయగలరు. ఎందుకంటే ఆ పనిపట్ల మీకు అమితాసక్తి!

ఎప్పుడూ లేదు!

ఒకతను విహారయాత్ర చేసేందుకు సిద్ధ మయ్యాడు. ఐదురోజులకు కావలసిన దుస్తులను తీసుకుంటున్నప్పుడు, అతని మనస్సులో ఒక ఆలోచన. బట్టల అరలో, అడుగున ఒక చొక్కా ఉన్నది. ఆ రంగు చొక్కాలను ప్రస్తుతం అతను ధరించడం లేదు. ఒక బంధువు కానుకగా ఇచ్చిన ఆ

సరైన నిర్ణయం!

జీవితంలో మనం నాలుగు దశలను దాటుకుని వస్తున్నాము. అన్నివిధాలైన దశలలో మనలను, మన యొక్క ఆసక్తే ముందుకు నడిపిస్తుంటుంది.

- కొంతమందికి ప్రారంభదశలోనే ఒకవిధమైన మానసిక తృప్తి లభిస్తుంటుంది. 'తృప్తి చెందుతుండే మనస్సే బంగారం చేసేందుకు తగినది' అని అనుకుంటుంటారు. దీనిని దాటుకుని ఏదైనా చేయాలనుకుంటే, అందుకు పోరాడ వలసి వస్తుందనే భయమే దీని వెనుకనున్న అసలు కారణం. ఈవిధమైన మానసిక తృప్తితో కూడిన స్థితి త్వరితంగా విసుగ్గా అనిపిస్తుంది. ''ఇంకా పెద్ద ప్రయత్నాన్ని మొదలుపెట్టు''అనే మనోభావం వారిని ఆతృత పెడుతుంటుంది.
- 'జీవితంలో ఏదైనా సాధించాలి'అంటూ ఆ తరువాత దశకు చేరుకుందాం. నిరంతర కృషి మనకు సంతోషాన్ని అందిస్తుంటుంది. ఇతరుల అభినందనలు లభిస్తుంటాయి. దేనినో సాధించిన భావన కలుగుతుంటుంది.
- దీని తరువాత కూడ పలువురు తప్పు చేయడాన్ని మొదలుపెడుతుంటారు. సంతోషానందాలు, అభినందనలు లభిస్తున్నందు వలన పేరాశలో అన్ని పనులను చేయడాన్ని మొదలుపెడుతుంటారు. మనకు ఇష్టమైనందువలన ఐదు ప్లేట్ల బిర్యానీని ఒకేసారి తినేందుకు కుదరదు కదా? అది రుచికరమైన, మనకు ఇష్టమైన ఆహారమే. అయితే ఆకలి తీరగానే కడుపు నిరాకరిస్తుంటుంది. పనులు కూడ ఈవిధంగానే ఉంటుంటాయి. మనం అన్ని పనులను చేయాలనుకుంటే, అలసటతో ఏ ఒక్క పనిని కూడ చేయకుండా ఉండిపోతుంటాము.
- నాలుగవ దశ ముఖ్యమైనది. అన్ని పనులను ఒకేసారి నెత్తిపైకి ఎత్తుకోవడం తప్పు అనే విషయాన్ని గ్రహించి, మనకు నచ్చిన ముఖ్యమైన ఒక పనిని మాత్రమే చేయాలనే నిర్ణయాన్ని తీసుకుందాం. ఆసక్తితో కూడిన పని అయినందువలన, దానిని చక్కగా చేసి ముగించి విజయాన్ని అందుకోవడం జరుగుతుంది. అదే మన యొక్క గుర్తింపుగా మన పురోగతికి తోడ్పడుతుంటుంది.

దశలవారీగా పథక రచన చేయండి!

ఉద్యోగానికి సంబంధించిన ముఖాముఖి కార్యక్రమంలో తప్పకుండా ప్రశ్నించబడుతుండే ఒక ప్రశ్న...'ఇంకొక ఐదు సంవత్సరాల తదనంతరం మీరు ఏవిధంగా ఉండాలనుకుంటున్నారు?' ఒకరికి, తన పురోగతిపట్ల, సంస్థ యొక్క పురోగతి పట్ల ఆసక్తి వున్నదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు సంధించబడుతుండే ప్రశ్న ఇది. ఆ ప్రశ్నను ఒక్కొక్కరూ మార్చుకుని తమను తాము ప్రశ్నించుకోవచ్చు. 'జీవితంలో మన ఎదురుచూపు ఏమిటి? ఇంకొక ఐదు సంవత్సరాల తరువాత మనం ఏ స్థాయిలో ఉంటాము? పది సంవత్సరాల తరువాత, 20 సంవత్సరాలలో, 30 సంవత్సరాలలో మనం ఉండాల్సిన స్థాయి ఏమిటి?

ఈవిధంగా జీవితానికి సంబంధించిన లక్ష్యాలను చేరుకునేందుకు ఏమి చేయాలనే విషయమై, ఆ యా లక్ష్యాలను విడివిడిగా విభజించు కుని పథక రచన చేయండి. అనుభవజ్ఞుల సలహాలను స్వీకరించండి. ఆసక్తితో రంగంలోకి దిగండి. మీవల్ల కుదురుతుంది!

చొక్కాను ధరించకుండానే ఇన్నాళ్ళూ ఒక ప్రక్కన పెట్టేశాడు. 'యాత్ర చేస్తున్నప్పుడు, దీనిని ధరించాలనే భావన మనస్సులో తలెత్తవచ్చు. అప్పుడు ఈ చొక్కాను ధరించుదాం'అనుకుంటూ దానిని తీసి పెట్టెలో పెట్టుకున్నాడు. అయితే ఐదు రోజుల యాత్రలో ఆ చొక్కాను ధరించలేదు. ధరించే సందర్భం ఎదురుపడలేదు. మడతలు పడకుండా చక్కగానున్న చొక్కాను యాత్ర ముగియగానే, తీసుకొచ్చి మరలా బీరువాలో పెట్టాడు.

ఆ చొక్కాను సొంతూరులోనే ధరించేందుకు ఇష్టపడనప్పుడు, దానిని ఎక్కడా ధరించేందుకు తను ఇష్టపడననే విషయాన్ని అతను అప్పుడు అవగతం చేసుకున్నాడు. పనుల విషయంలో కూడ ఇంతే. ఒక పనిని ఇప్పుడు చేసేందుకు ఇష్టపడనప్పుడు, భవిష్యత్తులో ఎప్పుడైనా చేద్దాములేనని కొంతమంది భావిస్తుంటారు. పని అనేది ఆసక్తికి సంబంధించినది. ఇప్పుడు చేసేం దుకు ఆసక్తి చూపించని ఒక పనిని మీరు ఎప్పటికీ చేయడమనేది జరుగదు. కాబట్టి దానిని గురించి ఆలోచిస్తూ మీ సమ యాన్ని వృథా చేయవద్దు.

మొక్కను పెంచుతున్న విధంగా ఆసక్తిని కూడ పెంపొందించు కోండి!

ఒకతను, తన స్నేహితుని యొక్క కమతం ఇంటికి (ఫార్మ్ హౌస్) వెళ్ళాడు. ఆ కమతం ఇంటికి ప్రక్కనున్న వృక్షసంవర్ధినిలో (నర్సరీ) వివిధ రకాలైన మొక్కలను పెంచుతున్నాడు అతని స్నేహితుడు. చాలా అరుదైన మొక్కలు, పువ్వులచెట్లు అంటూ ఒక్కొక్క దానిని చూస్తుంటే కళ్ళకు విందుగా అనిపించింది.

వాటిని చూస్తూ ముందుకు కదులుతోన్న అతను ఒకచోట సంభ్రమాశ్చర్యాలతో నిలబడిపోయాడు. ఇంద్రధనస్సులోని అన్ని రంగులతో కూడిన అందమైన పువ్వులను పుష్పించి, గాలికి నాట్యం చేసినట్లుగా అటుఇటు కదులుతోంది ఒక చెట్టు. అటువంటి ఒక పువ్వును తను ఇంతవరకు చూడనేలేదు. ఆ పువ్వు యొక్క వాసన కూడ అతడిని ఎంతగానో ఆకర్షించింది. సీతాకోకచిలుకలు ఆ పువ్వుచుట్టూ తిరుగాడుతూనేవున్నాయి. ఆ పువ్వును సీతాకోకచిలుకలన్నీ, తమలాగానే ఒక సీతాకోకచిలుకగా భావిస్తున్నాయేమోనని అతను భావించాడు.

''ఇదేం పువ్వురా? విచిత్రంగా ఉందే? ఇప్పటిదాకా నేను ఇటువంటి పువ్వును చూడనే లేదు''అని స్నేహితుడిని అడిగాడు. ఆ పువ్వుల చెట్టు పేరును చెప్పిన స్నేహితుడు, ''పోయిననెల కాశ్మీర్‌కు వెళ్ళినప్పుడు కొనుక్కుని వచ్చాను. మన ఊరు వాతావరణానికి అది తట్టుకుని పెరుగుతుందా అనే సందేహం నన్ను పీడించింది. అయినప్పటికీ, ఈ చెట్టు బాగా పెరిగి, పువ్వులను పూస్తోంది''అని చెప్పాడు. ఆ చెట్టును దగ్గరగా చూసిన అతను కలత చెందాడు. సగం విరిగిపోయిన ప్లాస్టిక్ బక్కెట్‌లో మట్టిని పోసి, దానిలో ఆ చెట్టును నాటి పెంచసాగాడు.

''ఏంట్రా ఇది? ప్రపంచంలో అందమైన పువ్వులను పుష్పిస్తోన్న ఈ చెట్టును ఈవిధంగా ప్లాస్టిక్ బక్కెట్లో పెంచుతున్నావు. నాకు ఈ చెట్టు దొరికినట్లయితే, ఖరీదైన పువ్వులతొట్టెలో నాటి పెంచేవాడిని''అని చెప్పాడు ఆ స్నేహితుడు. ఆ చెట్టును పెంచుతోన్న కమతం ఇల్లు యజమాని నవ్వుతూ, ''దీనిని తీసుకుని వచ్చినప్పుడు, ఇక్కడ పువ్వులతొట్టె లేదు. అందుకే దీనిలో నాటేను. మనం ఎక్కడ నాటామనే విషయాన్ని చెట్టు పట్టించుకోదు. విరిగిన బక్కెట్లో పెంచడాన్ని అవమానంగా భావించడం లేదు. ఎక్కడ ఉన్నప్పటికీ, దాని సహజ లక్షణం అందమైన పువ్వులను పుష్పించడమే''అని వివరించాడు.

ఇదొక వివరణాత్మక భావన. ఒకరు ఏదో ఒక పనిపట్ల ఆసక్తిని పెంచుకోవడం, తోటలో చెట్లను పెంచడం వంటిదే. మొక్కలను పెంచుతుండేవారికి ఈ విషయం చాలా సులభంగా అవగతమవుతుంటుంది. ఒక్కొక్కమెట్టుగా దానిని చేస్తూ, విజయాన్ని అందుకునే ప్రయత్నాలను గురించి తెలుసుకుందాం.

❖ అన్వేషణతో ప్రారంభించాలి. తోటను ఏవిధంగా రూపుదిద్దాలి? అందమైన తోటలు ఎక్కడెక్కడ ఉన్నాయి? పలువిధాలైన చెట్ల యొక్క లక్షణాలు ఏమిటి? అవి ఏవిధంగా పెరుగుతుంటాయి? మన తోటలో ఎటువంటి మొక్కలు పెరుగుతాయి? మన ప్రాంతపు వాతావరణంలో అవి బాగా పెరుగుతాయా? అనే విషయాన్ని ముందుగా తెలుసుకోవాలి. ఒక పని లేక పరిశ్రమకు ఇటువంటి ప్రాథమిక విషయ సేకరణ అవసరం.

❖ మనం రూపుదిద్దుతోన్న తోటతో గట్టి బంధాన్ని ఏర్పరుచుకోవాలి. పచ్చదనమంటే ఇష్టం. మా కుటుంబానికే ఈ పని పట్ల అమితమైన ఇష్టం. తోటను ఉపయోగకరమైనదిగా మార్చేయాలి అంటూ పలు కారణాలు ఈ బంధాన్ని ఏర్పరుస్తుంటాయి. ఒక పనికి కూడ ఈవిధమైన మానసిక బలం అత్యంతావశ్యకం.

❖ ప్రారంభదశలోనే పెద్దగా చేయాలని భావించకుండా చిన్నదిగా మొదలుపెట్టండి. తక్కువ పరామర్శతో బాగా పెరుగుతుండే, త్వరగా పుష్పిస్తుండే, చక్కగా కాస్తుండే చెట్లను తక్కువగా పెంచండి. అవి నమ్మకాన్ని, అనుభవాన్ని అందిస్తుంటాయి. ఆ తదనంతరం తోటను విస్తరించండి. ఉద్యోగం లేక వ్యాపారంలో కూడ ప్రారంభదశలో ఈవిధంగానే ఉండాలి. అదేవిధమైన పద్ధతి విజయానికి ప్రక్కబలంగా ఉంటుంటుంది.

❖ అందుకోగల లక్ష్యాలను నిర్ణయించుకోండి. చిన్నకాయగూరల తోటను పెంచి, ఇంటికి అవసరమయ్యే కాయగూరలను పండించాలి. మనం చేసే పూజకు పువ్వులు కావాలి. తోటలోని నీళ్ళు వృథా కానివిధంగా మొక్కలను పెంచాలి... ఈవిధంగా లక్ష్యాలను పెట్టుకోండి. త్వరితంగా సాధించి తృప్తిని పొందుతారు. ఆ తర్వాత పెద్ద లక్ష్యాలను నిర్ణయించుకోవచ్చు. ఉద్యోగం లేక వ్యాపారంలో ఈ విధంగా లక్ష్యాలను విభజించుకోవాలి.

❖ పుస్తకాలను చదవడం, వీడియోలను చూడటం, ఇతరుల అనుభవాలను చెవి యొగ్గి వినడం అంటూ తోటను పెంచడాన్ని గురించి తెలుసుకోండి. తద్వారా నేర్చుకున్న విషయాలను మీ తోటలో చేసిచూడండి. కొత్త విషయాలను చేస్తున్నప్పుడు ఆసక్తి అధికమవుతుంటుంది. పని విషయంలో కూడ ఈవిధంగా కొత్త విషయాలను నేర్చుకునే ప్రయత్నం చేయాలి. ప్రస్తుత పరిస్థితులకు తగినవిధంగా మారుతుండాలి.

❖ మట్టివాసన, ఒక విత్తనం నుంచి మొలక రావడం, ఒక మొగ్గ మెల్లమెల్లగా పుష్పించడం, ఒక పిందె కాయగా మారడం అంటూ ఒక్కొక్కరోజు ఏర్పడుతోన్న మార్పులను చూస్తూ సంతోషించండి. సదరు అనుభవాలను ఇతరులతో పంచుకోండి. వారి యొక్క సలహాలను చెవి యొగ్గి వినండి. అది మిమ్మల్ని ఉత్సాహపరుస్తుంటుంది. పని మరియు వ్యాపారంలో అనుభవాలకు సంబంధించిన విషయసేకరణ ప్రధానం.

❖ ఏ ఒక్క పనినైనా కొత్తగా చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు, దానికి సంబంధించి నిరంతర కృషి అత్యంతావశ్యకం. ప్రతిరోజూ నిరంతర కృషిని కొనసాగిస్తూనేవుండాలి. తోటలో చెట్లకు నీళ్ళు పోయడం, కలుపు మొక్కలను పీకి వేయడం, ఎరువును వేయడం, పురుగుల తాకిడిని గుర్తించడం, పువ్వులను, కాయగూరలను కోయడం అంటూ కొన్ని నిముషాల సమయాన్నైనా అందుకోసం ఖర్చు చేయాలి. కొన్ని మొక్కలు వాడిపోతుండవచ్చు. కొన్ని పువ్వులు పుష్పించకపోవచ్చు. ఆందోళపడకూడదు. అటువంటి సమయాలలో అటువంటి మొక్కలను పీకి వేసి, కొత్త మొక్కలను నాటి పరామర్శిస్తుండాలి. పని లేక వ్యాపారంలో ఈవిధంగా ఎదురుచూడని సమస్యలు ఎదురైనప్పుడు, వాటిని తగిన విధంగా, తగిన సమయంలో ఎదుర్కొని, పరిష్కారాలను కనుగొని, ఆ యా సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలి.

ఒక్కొక్క మెట్టుగా ఈవిధంగా చేయడం ద్వారా మీలో తలెత్తుతుండే ఉత్సాహం, జీవిత పర్యంతం మీ పురోగతికి ప్రక్కబలంగా ఉంటుంటుంది. ●

తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 9
డిసెంబర్, 2025
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
కె.ఆర్. నాగరాజన్

సంపాదకుడు
టి.జె. జ్ఞానవేల్

కార్యనిర్వాహక సంపాదకుడు
ఐ. అరుణ్

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
నెం:188, క్రింది అంతస్తు,
14 వ క్రాస్ వీధి జంక్షన్, డిఫెన్స్ కాలనీ,
ఈక్కాడుత్తాంగల్, చెన్నై - 600 032.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com

ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.

Published by
K.R. NAGARAJAN
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137

సందిగ్ధతతో కూడిన ఆసక్తి కథలు!

ఓక చిన్నారి బాలుడు బయటకు వెళ్ళి ఆడుకోకుండా, ఎన్నో గంటలపాటు దశ్యశ్రవణ యంత్రమునే చూస్తూ, గణిని యంత్రంతో గేమ్స్ ఆడుతూ ఉండసాగాడు. ఆ బాలునికి 'అది తప్పు' అని చెప్పేందుకు ప్రయత్నించిన తండ్రి సదరు బాలునితో, ''నీకొక విషయం తెలుసా? ఒక ఒలెంపిక్ వీరుడు రోజూ చేస్తోన్న వ్యాయామం కంటే, ఎక్కువ సమయం కూర్చున్న పాటునే దశ్యశ్రవణ యంత్రాన్ని చూస్తున్నాం'' అని చెప్పాడు.

వెంటనే ఆ బాలుడు ఆసక్తితో, ''అవును డాడీ! వాళ్ళు ఆడుతుండేది మనం టీ.విలో చూడకపోతే, మరి వాళ్ళు వ్యాయామము చేయడం వలన ఏమి ఫలితం? అందుకే మనం టీ.విని చూస్తున్నాం'' అని చెప్పడంతో, ఆ తండ్రి నోరెళ్ళబెట్టాడు.

''నా ప్రోగ్రెస్ రిపోర్ట్‌లో సంతకం పెట్టండి'' అని కూతురు రావడంతో, ఆ రిపోర్ట్‌ను తీసుకుని చూశాడు తండ్రి. అన్ని సబ్జెక్ట్‌లలో తక్కువ మార్కులతో ఉత్తీర్ణత పొందింది తన కూతురు. ''నేను ఎందుకు సంతకం పెట్టాలి?'' అంటూ ఆ తండ్రి ప్రశ్నించగా సందిగ్ధతతో కూడిన ఆసక్తితో చెప్పింది ఆ కూతురు.

''నేను సరిగ్గా చదువలేదని భయపడి ఏ పరీక్షకు సెలవు పెట్టలేదు. ఎవరిని చూసి కాపీ కొట్టలేదు. నిజాయితీగా పరీక్ష రాసి, పాసయ్యాను. అందుకే మీరు సంతకం పెట్టండి నాన్నా!''

''రాత్రిపూట సరిగ్గా నిద్రపట్టడం లేదు. ఎక్కువసేపూ అటు ఇటు దొర్లుతూ పలు సమస్యలను తలుచుకుంటూ అవస్థలు పడుతున్నాను'' అంటూ వైద్యునికి తన సమస్యలను గురించి చెప్పాడు ఒకతను. ''కళ్ళు మూసుకుని, ఒక సంతోషకరమైన ప్రదేశంలో ఉన్నట్లుగా ఊహించుకుంటూ పడుకోండి. కాసేపట్లో మీకు మంచి నిద్ర పడుతుంది'' అంటూ సలహా ఇచ్చాడు వైద్యుడు. ఇంటికి చేరుకున్న అతను, తన భార్యకు వైద్యుడు చెప్పిన సలహాను వివరించి చెప్పాడు.

రాత్రి అతను నిద్రకు ఉపక్రమిస్తున్నప్పుడు, అతని భార్య, ''ఇదుగో చూడండి, మనం ఒక అందమైన ద్వీపంతో ఉన్నాము. సముద్రపు తీరాన అందమైన భవనం. సముద్రపు అలల శబ్దం చిన్నగా వినిపిస్తోంది. చల్లటి సముద్రపు గాలి మన కిటికీల లోనుంచి వీస్తోంది. తోటలో పూసిన పువ్వుల సువాసన హాయిగా ఉంది. అటువంటి పరిస్థితులలో మీరు పడుకున్నట్లుగా ఊహించుకోండి. మంచి నిద్ర పడుతుంది'' అని చెప్పింది. సందిగ్ధతతో కూడిన ఆసక్తితో ఆ భర్త ''ఆ చోటుకు మనం ఎంత అద్దెను చెల్లించాల్సి వస్తుందో?!'' అంటూ ఆందోళనాభరితంగా అడిగాడు.

రక్తపరీక్షచేయించుకునేందుకుఆసుపత్రికివచ్చినఒకయువతి, ''నా చేతిలో రక్తనాళాన్ని ఖచ్చితంగా కనిపెట్టి సూదిని గుచ్చడం కష్టంగా ఉంటుంది. కొంచెం జాగ్రత్తగా చేయండి'' అంటూ వేదనాభరిత స్వరంతో అభ్యర్థించింది. వెంటనే అక్కడున్న పరిచారిక సందిగ్ధతతో కూడిన ఆసక్తితో, ''కలత చెందకండి. పోయినవారం డెంగ్యూ పరీక్ష కోసం ఒక అమ్మాయి వచ్చింది. ఆమె చేయి కూడ ఈవిధంగానే ఉంది. నాలుగుచోట్ల సూదిని గుచ్చి చూసి, చివరగా పరీక్షకు తగిన రక్తాన్ని తీసుకున్నాం'' అని చెప్పింది. వెంటనే ఆ యువతి ప్రశాంతంగా, ''ఆ అమ్మాయిని నేనే. ఈ వారం కూడ డాక్టర్ డెంగ్యూ పరీక్ష చేయించుకోమని చెప్పారు. ఈసారైనా నాలుగుచోట్ల సూదిని గుచ్చకుండా, ఒకేచోటు నుంచి రక్తాన్ని తీయండి'' అని చెప్పింది.

కొత్తగా ఒక సంస్థలో ఉద్యోగానికి చేరిన ఒకతను, రోజూ కార్యాలయానికి ఆలస్యంగా రావడాన్నే అలవాటుగా మార్చేసుకున్నాడు. ఒక వారం పాటు ఓర్పు వహించిన సూపర్వైజర్ అతడిని పిలిచాడు. ''ఆఫీసులో మీ సీటు చివర్లో ఉంది. వాళ్ళందరూ ఖచ్చితంగా 10 గంటలకు వచ్చేస్తున్నారు. మీరు ఆలస్యంగా రావడాన్ని చూస్తున్నారు'' అంటూ అతను ఆలస్యంగా వస్తోన్న విషయాన్ని చెప్పాడు.

అయితే సందిగ్ధతతో కూడిన ఆసక్తితో అతను, ''సారీసార్! ఈవిధంగా వాళ్ళునన్నుగమనించకుండా ఉండేందుకు ఒక ఐడియా ఉంది. వెనుకనున్న తలుపు తెరుచుకుని, లోపలకు వచ్చి కూర్చుంటే బాగుంటుంది కదా!'' అని ప్రశ్నించాడు. సూపర్వైజర్‌కు కళ్ళు తిరిగినంత పనయ్యింది.

వస్త్ర దుకాణానికి వెళ్ళిన ఒక మహిళ, ట్రైల్ రూము లోకి వెళ్ళి, ఒక్కొక్క వస్త్రాన్ని ధరించి చూసుకోసాగింది. ఆమె ఒక్కొక్క చీరను మార్చుకుని ధరిస్తూ, బయటకు వచ్చినప్పుడు, ఆమె ఐదేళ్ళ కూతురు ఆశ్చర్యంతో చూస్తూ, ''మమ్మీ! ఈ డ్రెస్‌లో మీరు చాలా అందంగా ఉన్నారు'' అంటూ ఉత్సాహంతో చెబుతూనే ఉంది.

ఆ వస్త్రదుకాణంలో వస్త్రాలను ఎంపిక చేసుకుంటున్న ఇంకొక మహిళ, సందిగ్ధతతో కూడిన ఆసక్తితో వచ్చి, ''నేనూ ఒక గంట నుంచి వెదుకుతూనే ఉన్నాను. నాకు తగినవిధంగా ఒక డ్రెస్ కూడ దొరకలేదు. మీ కూతురుని ఒక ఐదు నిముషాల పాటు నాకు అప్పుగా ఇవ్వండి. తను చూసి ఆశ్చర్యపడినట్లయితే, ఒకవేళ ఆడ్రెస్ నాకు బాగుంటుంది అనుకుంటా!'' అని అభ్యర్థించింది. ఆ మహిళ మాటలను విన్న తల్లీకూతుళ్ళు ఆశ్చర్యంతో నోరు తెరిచారు.

ఇంట్లో దూరవాణి పిలుపుశబ్దం మ్రోగగానే, ఒక నడి వయస్కురాలైన మహిళ, దానిని తీసుకుని చెవిదగ్గర పెట్టుకుంది. అటువైపు నుంచి ఒక యువతి గబగబ మాట్లాడింది. ''అమ్మా, కాలేజ్ నుంచి ఇంటికి వస్తున్నప్పుడు, నా బండి రిపేర్ అయ్యింది. దానిని సర్వీస్‌కి ఇచ్చి, సినిమా చూసేందుకు వచ్చాను. ఇంటికి 10 గంటలకు వస్తాను. నాన్నకు ఏదో ఒకటి చెప్పి సంభాలించు'' అని చెప్పింది.

ఆ నడి వయస్సు మహిళకు ఇద్దరు కుమారులే. కూతురు లేదు. ఎవరో ఒక యువతి, పొరపాటున 'రాంగ్ నెంబర్'కి డయల్ చేసిందనే విషయం ఆమెకు అర్థమయ్యింది. వెంటనే ''చూడమ్మా! నువ్వు మా అమ్మాయివి కాదు'' అని వివరించేందుకు ప్రయత్నించగా, సందిగ్ధతలో కూడిన ఆసక్తితోనున్న ఆ యువతి, ''ఏంటి మా, ఇలా మాట్లాడుతున్నారు? ఒకరోజు ఆలస్యంగా ఇంటికి వస్తే నేను మీ కూతురునే కాదా, నాన్నకు ఏదో ఒకటి చెప్పి సంభాలించు'' అని అరుస్తూ ఫోన్ కట్ చేసింది. ఆ నడి వయస్సు మహిళ దిగ్భ్రాంతితో కూర్చుండిపోయింది.

జిజ్ఞాసతో రంగంలోకి దిగండి!

తమ జీవితంలో లభించిన అవకాశంలాగ పరిశ్రమ లేక వ్యాపారంలో అడుగుపెడుతుండే పలువురు ఒక విషయంలో తప్పుడు లెక్కలు వేస్తుంటారు. వ్యాపారం, పరిశ్రమ అనేవి సులభంగా మరియు సౌకర్యవంతంగా డబ్బులను సంపాయించే మార్గాలని వారు భావిస్తుంటారు. వ్యాపారం మరియు పరిశ్రమను చేస్తుండే వాళ్ళందరూ ఈవిధంగానే డబ్బులను సంపాయిస్తున్నారని గాఢంగా నమ్ముతుంటారు. కూర్చున్నచోటు నుంచే డబ్బులను సంపాయించేందుకు కుదురుతుందని భావిస్తుంటారు.

వారికి ఆ యా రంగాలపట్ల ఆసక్తి ఉండటంలేదన్నది నిజం. వ్యాపారం లేక పరిశ్రమను గురించిన స్పష్టత కూడ వారిలో లేదు. అంగడి వీధిలో ఏ అంగడిముందు గుంపు అధికంగా చేరుతుందనే విషయాన్ని గమనించి, ఆ వ్యాపారాన్ని లేక పరిశ్రమను ప్రారంభిస్తుంటారు. తత్ఫలితంగా వారి యొక్క వ్యాపారం పదితోపాటు పదకొండవదిగా మారిపోతుంటుంది. పరిశ్రమలో కూడ ఇదే దృక్కోణంతో అడుగుపెడుతుంటారు. ఆ పరిశ్రమను గురించిన అవగాహనో, అనుభవమో, దానిపట్ల తగిన ఆసక్తి లేకుండా ఎక్కువకాలంపాటు దానిని కొనసాగించేందుకు కుదరదు. వాడకందారులను ఆకర్షించేందుకు కుదరదు. ఒక సమస్య ఎదురైనప్పుడు తడబడుతుంటారు.

ఆసక్తితో వ్యాపారం లేక పరిశ్రమలో అడుగుపెట్టి పురోభివృద్ధిని సాధించేందుకు కొన్ని మార్గాలు:

- ఇప్పటివరకు ఏ ఒక్కరూ ప్రయత్నించని, ఒక నూతన పరిశ్రమ లేక వ్యాపారమో మీరు ప్రారంభించినప్పటికీ, మీకు ఆసక్తి ఉన్నట్లయితే దీర్ఘదృష్టితో దానిని విజయ పథంవైపుకు నడిపిస్తుంటారు.
- ఆసక్తి ఉన్నవారికే, తమ వాడకందారులు ఎవరనే విషయాన్ని స్పష్టంగా అవగతం చేసుకుని, వారిని ఆకర్షించేందుకు కుదురుతుంది.
- మీ పరిశ్రమ లేక వ్యాపారం ఎంత చిన్నదిగా ఉన్నప్పటికీ, ఆసక్తి ఉన్నట్లయితే, మంచి పేరును సంపాయించి, మీ యొక్క వ్యాపారం లేక పరిశ్రమను అత్యుత్తమ బ్రాండ్‌గా అభివృద్ధి చేస్తారు.
- పరిశ్రమ యొక్క భవిష్యత్తు ఏవిధంగా ఉంటుందనే విషయమై స్పష్టతలేకపోయినప్పటికీ, దీర్ఘదృష్టితో కూడిన పథకాలతో పురోగమించేదుకు తగిన మార్గాలను వెదుకుతుంటారనేది నిజం.
- ఆసక్తి కలిగినవారే తమ వ్యాపారానికి లేక పరిశ్రమకు బలమైన పునాదిని ఏర్పరుస్తుంటారు.
- ఒక పరిశ్రమను ఎందుకు చేస్తున్నాం, దాని ద్వారా మనం ఎదురు చూస్తున్నదేమిటి అనే స్పష్టత ఉన్నట్లయితే, ఆసక్తి కలుగుతుంటుంది. అదే ఆత్మవిశ్వాసంతో, అంకితభావముతో పరిశ్రమను చేసేందుకు తోడ్పడుతుంటుంది.
- ఆసక్తి కలిగినవారే తమ రంగంలో నైపుణ్యతను పొందుతుంటారు. సరైన వ్యక్తులతో పరిచయాలను పెంచుకుని ఆ యా రంగాలకు చెందిన సాంకేతిక ప్రగతిని నేర్చుకుంటుంటారు. తగిన సాయాలను పొందుతుంటారు.
- పరిశ్రమలో ఎంతమంది పోటీదారులు ఉన్నప్పటికీ, వారికంటే ప్రత్యేకంగా ఉండాలనే ఆసక్తి ఉంటుంది.
- ఆసక్తి కలిగినవారే తమ పరిశ్రమ లేక వ్యాపారాన్ని తమ గుర్తింపుగా మార్చేసుకుంటారు. తద్వారా పురోభివృద్ధి.

ఒక పారిశ్రామికవేత్తగానో, వ్యాపారస్థునిగానో విజయవంతంగా ఎదగాలనుకుంటే, మీ వ్యాపారం లేక పరిశ్రమ పట్ల మీ యొక్క ఆసక్తిని అంచనా వేయండి. సమస్యలు, పోరాటాలకు మీ యొక్క అనుభవంతో తగిన పరిష్కారాన్ని కనుగొని విజయాన్ని పొందడం జరుగుతుంటుంది. ●


Pride in
Every Thread,
Heritage in
Every Weave.
RAMRAJ
SHIRTINGS & SUITINGS
COTTON • LINEN • TRADITIONAL
100% Premium Fabrics
SCAN QR CODE FOR
STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ
LITTLE STARS®
KIDS DHOTIS • SHIRTS
SCAN QR CODE FOR
STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in


RAMRAJ
ACHARYA
PANCHAKACHAM DHOTIS
True Spiritual
Strength Reflected
In Simplicity
SCAN QR CODE FOR
STORE LOCATION
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

RAMRAJ
mithu®
TOWELS
Softness in Every Shape, Shade & Weave.
• Bamboo Towels
• Terry Towels
• Signature Towels
• Striped & Chequered Towels
Premium Cotton & Bamboo
High absorption
Quick drying
Non-allergic to skin
Light Weight
Range of colours & patterns
Available at Ramraj Showrooms & All leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

మీ ఇంటికే రావలెనా? రావాలనుకుంటున్నారా?

తేటతెలుపు

చందాదారులుగా మారిపోండి!

'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

ఒక సంవత్సర చందా రూ.200
రెండు సంవత్సరాల చందా రూ.380

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

VENMAII
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
0421-4304106, 98422 74137

ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii
A/C No: 1809135000000299
Karur Vysya Bank,Tirupur SR Nagar Branch
IFSC Code: KVBL0001809.

విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
~~రూ. 200~~ రూ.125 మాత్రమే.	~~రూ. 380~~ రూ.250 మాత్రమే.

సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
~~రూ. 200~~ రూ.125 మాత్రమే.	~~రూ. 380~~ రూ.250 మాత్రమే.

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.

- జీవితం, మనకు 10 శాతం అవకాశాలను మాత్రమే అందిస్తుంటుంది. వాటిని ఏవిధంగా ఆసక్తితో ఉపయోగిస్తున్నామనే విషయాన్ని అనుసరించే పురోభివద్ధి ఉంటుంటుంది.
- జీవితంలో ఏది జరిగినప్పటికీ, దానిని మనం ఎటువంటి ఆసక్తితో ఎదుర్కొంటున్నామనే విషయాన్ని అనుసరించే మన యొక్క పురోభివద్ధి ఉంటుంది.
- ఆసక్తితో ఉన్నట్లయతే అద్భుతాలు జరుగుతాయి. సంతోషంగా ఉన్నట్లయితే మహత్తరమైన విషయాలు జరుగుతాయి. శోకంగా ఉన్నట్లయితే అన్నీ తప్పుగా జరుగుతుంటాయి. మనం మారుతుండే విషయాన్ని అనుసరించే జీవితం మారుతుంటుంది.
- ఆసక్తితో మూడు విషయాలను పాటించండి. డబ్బులు సంపాయించేందుకు ఒకటి, అభివృద్ధికి ఒకటి, సంతోషానికి ఒకటి.
- మీరు సాధించాలనుకునే ఒక విషయాన్ని ఎట్టి పరిస్థితులలో వదిలేయవద్దు. ప్రయత్నం, ఆసక్తి ఉన్నట్లయితే, ఏదీ తప్పుగా జరుగదు.
- ఆసక్తి మిమ్మల్ని ముందుకు నడిపిస్తున్నట్లయితే, ఏదో ఒక కారణం మీరు వెనక్కి మళ్ళకుండా చూసుకోండి.
- ఈ ప్రపంచంలో అతి పెద్ద సాధనలన్నీ, ఆసక్తితో కొందరు వ్యక్తులు నిరంతర కృషితో సాధించినవే.
- ఎంతటి ఆసక్తి ఉన్నప్పటికీ, 'ఇది మనవల్ల కుదురుతుందా?' అనే సందేహం తలెత్తితే, దేనిని సాధించేందుకు కుదరదు.
- మీ యొక్క ఆసక్తిని మీరు వెంబడించినట్లయతే, విజయం మిమ్మల్ని వెంబడిస్తుంటుంది.
- ఆసక్తితో కార్యనిర్వహణ చేస్తుండేవారే, సాధ్యం కాదని భావించే విషయాలన్నింటినీ సాధిస్తున్నారు.
- ఆసక్తి లేకుండా కార్యనిర్వహణ చేసేందుకు మీ దగ్గర తగినంత శక్తి ఉండదు. శక్తి లేకుండా దేనినీ సాధించేందుకు కుదరుదు.
- ఒకరిని, బలహీనతలు, అపజయాలు వంటి అడ్డురాళ్ళను దాటుకుని సాధించేవిధంగా చేస్తుండేది అతని ఆసక్తి మాత్రమే!
- విజయాన్ని అందుకోవాలనే ఆతృతే మీ జీవన పయనాన్ని అర్థవంతంగా మార్చేస్తుంటుంది. దానికి మార్గదర్శిగా మీ యొక్క ఆసక్తి ఉంటుంటుంది.
- ఆసక్తితో చేస్తుండే కార్యనిర్వహణ ద్వారా మీరు ఖచ్చితంగా జయిస్తారని మనఃస్ఫూర్తిగా విశ్వసించండి. అప్పుడే మీవల్ల కుదురుతుంది అని ఇతరులు నమ్ముతుంటారు.
- మీరు చేసే ఒక పనిని ఇష్టపడకపోయినట్లయితే, ఆ పనిని మనఃస్ఫూర్తిగా, ఆసక్తితో మీరు చేసేందుకు కుదరదు.
- మీ ప్రతిభకు తగినవిధంగా ఒక ఉన్నతస్థానాన్ని అందుకోకుండా, 'ఇది చాలు' అనుకుంటూ చిన్న చిన్న విషయాలకు తృప్తి చెందినట్లయితే, మీలో ఆసక్తి పొంగిపొర్లలేదని అర్థం.
- చేసే పనికి సంబంధించి మీ భయాందోళనలు, సందేహాల కంటే, మీ యొక్క ఆసక్తి, ప్రతిభ అధికంగా ఉన్నట్లయితే ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తారు.
- 'ఇదే నా జీవితానికి అర్థం' అంటూ మీరు గ్రహించినట్లయితే, మిమ్మల్ని ఎవ్వరూ ప్రోత్సహించాల్సిన అవసరం లేదు. ఆసక్తే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంటుంది.
- ఇష్టం లేని ఒక పనిని చేస్తున్నప్పుడు, మానసిక ఒత్తిడి పెరుగుతుంటుంది. అదే పనిని ఆసక్తితో చేసినట్లయితే విజయం తథ్యం అనే మాటలు నిజం.
- మీకు ఏ విషయంపట్ల ఆసక్తి ఉన్నదనే విషయాన్ని అవగతం చేసుకోండి. దానిని అనుసరించండి. దానిని అందుకునే విషయమై కలలు కనండి. అందుకోసమే జీవించండి.
- మీరు చేసే పనిని ఉత్సాహంతో చేసినట్లయితే, దాని పట్ల అమితాసక్తిని కలిగివున్నారని అర్థం.
- చేసే పనిపట్ల ఆసక్తిని కలిగివుండి, అందులో పురోగతిని సాధిస్తామనే నమ్మకంతో, మీరు నిరంతర కృషిని చేసినట్లయితే, జీవితంలో దేనినైనా మీరు సాధించేందుకు కుదురుతుంది.
- 'జరగదు' అంటూ అందరూ తీర్మానించిన ఒక విషయాన్ని మీరు సాధించినట్లయతే, మిమ్మల్ని మీ యొక్క ఆసక్తే ముందుకు నడిపిస్తున్నదని అర్థం.
- 'ఆరని దీపం' అనేది వేరే ఏదీ కాదు. మీలో జ్వాలగా మండుతోన్న ఆసక్తే అది.
- మీ యొక్క ఆసక్తిని గూటిలో బంధించవద్దు. తత్ఫలితంగా మీరు స్వతంత్రంగా సాధించేందుకు కుదరదు.
- తనకు ఆసక్తివున్న ఒక పనిని చేసేందుకు జీవితంలో అన్నింటినీ అర్పణ చేసే ఒకరికి, వారి యొక్క గడవ ముందు విజయం వేచియుంటుంది.
- ధైర్యమే మిమ్మన్ని ముందుకు నడిపిస్తుంటుంది. ఆసక్తి మీతో కార్యనిర్వహణ చేయిస్తుంటుంది. తత్ఫలితంగా ఏ పనిలోనైనా మీరు ఖచ్చితంగా విజయాన్ని సాధిస్తుంటారు.

ఆసక్తి సూక్తులు!

- ఆసక్తి, ధైర్యం కలగలసి పోయినప్పుడు, మీరు చేయాలనుకునే దేనినైనా సాధిస్తారు.
- మీ జీవితాన్ని మార్చివేయగల శక్తి, సహనం, ప్రతిభా పాటవాలు, ఆసక్తి, మీలోనే ఉన్నాయనేది నిజం.
- కలలు, వాటిని నెరవేర్చుకునేందుకు మనం చూపిస్తుండే ఆసక్తి, మన కళ్ళెదుట కనబడుతుండే నిజాలకంటే పెద్దవి.
- ఒక పనిని ఆసక్తితో చేస్తున్నప్పుడు, మన గురించి గొప్పగా భావిస్తుంటాము. మనం ఉంటున్నచోట ఋజువర్తనతో ఉందాము.
- మీ జీవితాన్ని, జీవన గమనంలో మీరు ఎంపిక చేసుకునే అవకాశాలను మీరు మార్చేందుకు కుదురుతుంది. మీ యొక్క ఆసక్తిని గ్రహించి, అందుకు తగిన విధంగా వాటిని మార్చుకునేందుకు ప్రయత్నించండి.
- చేసే పనిని ఇష్టపడండి, ఇష్టపడుతుండే పనిని చేయండి. ఆసక్తితో చేస్తున్నప్పుడు అది మిమ్మల్ని బలపరుస్తుంటుంది.
- ఎన్నిసార్లు ఓడిపోయినప్పటికీ, ఆసక్తి కలిగిన ఒక పనిని మీరు అదేవిధమైన ఉత్సాహంతో చేసేందుకు కుదురుతుంది.
- మీ ఊరుకు వెళ్ళే చివరి బస్సును పట్టుకుని ఎక్కేందుకు మీరు ఎంతటి వేగంతో పరుగులు పెడుతుంటారో, అదేవిధమైన ఆసక్తితో పనులను చేయండి.
- చేసేపనిపట్ల ఆసక్తిని మీరే కల్పించుకోవాలి. వేరెవ్వరి నుంచి దానిని అప్పుగా తీసుకునేందుకు కుదరదు.
- ఆసక్తితో పని చేసినట్లయితే, అనుకున్న ప్రతి పనిని విజయవంతంగా చేసేందుకు కుదురుతుంది.
- విజేతలలోని ఒకే ఒక గొప్ప లక్షణం. ఆసక్తితో కార్య నిర్వహణ చేయడం, విజయాలను సాధించడం.
- ఏ పనిలోనైనా విజయాన్ని సాధించేందుకు ప్రతిభా పాటవాలకంటే, ఆ పనిపట్ల కలిగివున్న ఆసక్తే ముఖ్యాతిముఖ్యం అనేది అనుభవజ్ఞుల మాట.
- విజయం ఎప్పుడూ ఆసక్తితోనే సుసాధ్యమవుతుంటుంది. అదే మీ జీవితాన్ని ఆనందమయం చేస్తుంటుంది. •

ఆసక్తి వలన సంతోషానందాలు లభిస్తుంటాయి!

ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్నప్పుడు, 'ఈ తరగతిని దాటుకుని వెళ్తే, ఆ తరువాత సంతోషంగా ఉండవచ్చు' అని చెబుతుంటారు. ఉన్నతపాఠశాలకు వెళ్ళగానే, 'ఈ పాఠశాల చదువును ముగించుకుని, కళాశాలకు వెళితే చాలా సంతోషంగా ఉండొచ్చు' అని చెబుతుంటారు. కళాశాలకు వెళ్ళగానే 'పట్టా తీసుకుని ఏదైనా ఒక ఉద్యోగంలో చేరితే సంతోషంగా ఉండొచ్చు' అని అంటుంటారు. ఈవిధంగా సంతోషాన్ని గురించి చెబుతుంటారు.

ఆకాశాన్ని తాకాలనుకుని వెళ్తున్నప్పుడు అది ఇంకా ఇంకా దూరానికి వెళ్తున్నట్లుగా, సంతోషం అనేది ఒక్కొక్క దశలో వెనక్కి పోతూనే ఉంది.

నిజం చెప్పాలంటే, సంతోషాన్ని ఈవిధంగా వెదకడమే తప్పు. 'ఏదో ఒక దానిని దాటినప్పుడు లభించేదే సంతోషం' అని భావించకూడదు. ఒక్కొక్క దశను సంతోషానందాలతో అధిగమించాలి. అందుకు ఆసక్తే ప్రక్కబలంగా ఉంటుంటుంది. దృశ్య శ్రవణయంత్ర కార్యక్రమాలలో వంటలు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఇంట్లో మిగిలివున్న పదార్థాలతో రుచికరంగా వంటను వండాలి. అదే పోటీ. ఈవిధంగా మన దగ్గర ఏవైతే మిగిలి వున్నాయో, వాటితో సంతోషానందాలను పొందడాన్ని అలవాటు చేసుకోవాలి. ఏదో ఒక దానిని పొందడంలో సంతోషం లభించడం లేదు. దానిని పొందేందుకు చేసే ప్రయత్నం ద్వారానే అమితమైన ఆనందాన్ని పొందుతున్నామనేది నిజం..

సంతోషానందాలతో ఒక్కొక్క దశను దాటేందుకు, ఆ సమయంలో మన యొక్క ఆసక్తి మనకు సాయపడుతుంటుంది. బాల్యప్రాయం నుంచే చదువుపట్ల, పనిపట్ల ఆసక్తిని కలిగించాలి. అది సులభమే. 'పెద్దయిన తరువాత ఏమి కావాలనుకుంటున్నావు' అని అడిగితే, డాక్టర్, ఇంజినీర్, ఐస్‌క్రీమ్ వ్యాపారి అంటూ ఒక్కొక్కరోజు, ఒక్కొక్క విధమైన జవాబు లభిస్తుంటుంది. పెరిగే కొలదీ వారి యొక్క కోరికలు మారుమానేవుంటాయి. 'కోరుకున్న దానిని చేయండి' అంటూ పెద్దలకు చెప్పినట్లుగా, 'చేసేదానిని ఇష్టపడండి' అంటూ పిల్లలకు చెబుతూ పెంచాలి.

పెరుగుతున్నప్పుడు ఆసక్తిని రేకెత్తించేందుకు కొన్ని విషయాలను చేయాలి.

◆ పనులలో, ఆలోచనలలో వారికి తగినంత స్వతంత్ర్యాన్ని కల్పించాలి. ఏ ఒక్క విషయాన్ని అయినా వేర్వేరు పద్ధతులలో చేయగల సామర్థ్యాన్ని పెంచుకోవాలి. ఒక పనిని ఎప్పుడు వేగవంతంగా చేయాలి, ఎప్పుడు మెల్లగా చేయాలి, ఎప్పుడు ప్రారంభించవచ్చు, ఎప్పుడు ముగించవచ్చు అనే విషయాలను వారు స్పష్టాతిస్పష్టముగా తెలుసుకోవాలి.

◆ ఒకే విషయాన్ని మాటిమాటికీ చేస్తున్నప్పుడు, గానుగెద్దు లాగ మారిపోతుంటారు. కొత్త ఆలోచనలు తలెత్తవు. విభిన్నమైన పనులను చేయడంలో వారికి తగిన శిక్షణను అందించాలి. తత్ఫలితముగా వారికి ఆసక్తి కలుగుతుంటుంది.

◆ సవాళ్ళు లేని సాధారణమైన లక్ష్యాలు, పెరుగుదలకు అండదండలుగా ఉండవు. వారికి ఉన్నతమైన లక్ష్యాలను గురించి చెప్పండి. వాటిని సాధించాలని ప్రోత్సహించండి. ఆ దిశగా పురోగమిస్తుంటారు. అందుకు తగిన ఆసక్తిని కల్పించాలి.

◆ ఉన్నత లక్ష్యాలను అందుకుంటున్నపుడు దానికి చెందిన ఫలితాలు వారికి లభించాలి. మంచి మార్కులను పొందిన ఒక విద్యార్థికి, తను ఆశించే కోర్సులో సీటు లభించాలి. పనిలో ప్రతిభను చూపిస్తుండే యువకునికి, అందుకు తగిన ప్రోత్సాహం, జీతం పెంపు, పదోన్నతి లభించాలి. లేకపోతే వారిలోనున్న ఆసక్తి త్వరితంగా కనుమరుగైపోతుంటుంది. ●

ENES
TEXTILE MILLS
Ramraj-V-Tower, 10, Sengunthapuram,
Mangalam Road, Tirupur - 641 604.
Ph : 0421 - 4304147,
web : www.ramrajcotton.in

వస్త్రదానం అత్యుత్తమం

ఆప్యాయతానురాగాలతో,
సకలసంపదలతో వర్ధిల్లుదురుగాక!

దానాలలో అన్నదానం, గోదానం, భూదానం అంటూ పలువిధాలైన దానాలు ఉన్నప్పటికీ, ఒక మనిషి ప్రాణంకంటే అధికంగా భావించబడుతుండే పరువును కాపాడే దుస్తులను దానం (వస్త్రదానం) చేయడం అత్యుత్తమమైనదిగా చెప్పబడుతోంది.

మన వేదాలలో వస్త్రదానం గురించి అత్యుత్తమంగా వివరించబడింది. సకల దేవతలు వస్త్రంలో నివాసం ఉంటుంటారు. అంచుతోనున్న వస్త్రాన్ని దానం చేసినట్లయితే... **దానం చేసినవారిని, వారి యొక్క భవిష్యతరాలు దీర్ఘాయుష్షుతో, సుఖశాంతులతో వర్ధిల్లుదురుగాక అంటూ వస్త్రంలోనున్న సకల దేవతలు దీవిస్తున్నందుకు సరిసమం. అదేవిధంగా దానాన్ని స్వీకరిస్తున్నవారు, ఇస్తున్నవారిని దీవిస్తున్నప్పుడు, ఆ దీవెనలు పలు రెట్లుగా పెరిగి, వస్త్రదానాన్ని చేస్తోన్నవారికి మంచి ఫలితాలను అందిస్తుంటాయి.**

నేత పని ద్వారా, చేనేత కార్మికుల ద్వారా మనం పలువిధాలైన తత్త్వాలను తెలుసుకోవచ్చు. పురుషునిలో స్త్రీత్వం ఉంటుంది. స్త్రీలో పురుషత్వం ఉంటుంది. ఈ విషయాన్ని వైజ్ఞానిక శాస్త్రానికంటే ముందుగానే ఆధ్యాత్మికం అర్ధనారీశ్వరుడు అనే అవతారంతో వివరించింది. ధోతీనో, చీరనో, ఆ రెండింటికీ అటు ఇటు చిన్నదైన నూలుపోగు ఉంటుంది **(అడ్డంగా వుండే నూలుపోగు)**. ఒక పొడవైన నూలుపోగు ఉంటుంది **(నిలువు పోగు)**. వస్త్రంలో ఉంటుండే పొడవైన నూలుపోగు స్త్రీ, అందులో అటుఇటు ఉంటుంటే నూలుపోగు పురుషుడు, ప్రాపంచిక జీవితంలో స్త్రీలే అధిక బాధ్యతలను నిర్వహిస్తుంటారనే విషయాన్ని ఇది విశదీకరిస్తోంది. అందుకే గృహస్థజీవితంలో అన్నివిధాలైన పనులలో స్త్రీలకే ప్రాధాన్యత అందిస్తున్నారు. Ladies first అనే ఆంగ్లతత్త్వం దీని తదనంతరమే మొదలయ్యింది.

స్త్రీ, పురుషుడు ఇద్దరినీ కలగలపి నేయబడిన చేనేతే, గృహస్థ జీవితం అనేది నిజం. ధోతీ మరియు చీర మొదలైన వస్త్రాలు ఈ తత్త్వాన్నే బోధిస్తుంటాయి. అందుకే వేడుకలలో మరియు శుభకరమైన కార్యక్రమాలలో ఒకరికొకరు ధోతీని పెట్టి అందించడం మరియు చీరను పెట్టి అందించడం అనే పారంపర్య పద్ధతులు కొనసాగుతున్నాయి.

ఈ ప్రపంచంలో దగ్గరగా పెనవేయబడిన ప్రప్రథమ ఇంటర్‌నెట్ వెబ్‌సైట్ సేవ ఈ చీర మరియు ధోతీయే. అందువల్లనే పూర్వకాలం నుంచి శుభకార్యాలు అన్నింటిలో ఈ వస్త్రం అనేదానికి అత్యంత ప్రాధాన్యత కల్పించబడింది. అదేవిధంగా అన్ని దానాలలో వస్త్రదానం అత్యుత్తమమైనదనే విషయం స్థిరపరుచబడింది.

సర్వేజనా సుఖినోభవంతు అంటూ ఆశీర్వదించి సంతోషిద్దాం.

ఇట్లు
రామ్‌రాజ్ బృందం

LITTLE STARS KIDS DHOTIS • SHIRTS
GENXT READYMADE POCKET DHOTIS
lagnaa PURE SILK DHOTIS | SHIRTS
LINEN PARK PURE LINEN SHIRTS & FABRICS
CULTURE CLUB MATCHING DHOTIS & SHIRTS

మీరు చేస్తుండే పని

మీ యొక్క ఆసక్తిగా మారనీయండి!

ఒక రంగం పట్ల ఆసక్తి ఉంటుంది... ఆయన చదివిన చదువు వేరే ఏదో విధంగా ఉంటుంది... చివరగా చేస్తోన్న పని ఆ రెండింటికీ ఏ మాత్రం సంబంధం లేకుండా ఉంటుంటుంది. భారతీయ యువతీ యువకులలో పలువురికి ఇటువంటి అనుభవాలే ఎదురవుతున్నాయి. చదవుతోన్న చదువుపట్ల, చేస్తోన్న పని పట్ల ఆసక్తిని పెంచుకున్నవారే పురోగమిస్తున్నారు. దానిని దాటుకుని, తమకు ఆసక్తివున్న రంగం లోకి ఏదో విధంగా అడుగుపెట్టి కృషి చేస్తున్నారు. ఉన్నత శిఖరాలను చేరుకుంటున్నారు. ఆవిధంగా సాధకులుగా మారిన కొంతమందిని గురించిన వివరాలు :

ఎలాన్ మస్క్ : టెక్నాలజీపట్ల ఆసక్తి కలిగిన ఎలాన్ మస్క్, ముఖ్యంగా ఎలక్ట్రిక్ కారులను ఉత్పత్తి చేయడం, వాయుయాన వాహనాల పట్ల చిన్నప్పట్నుంచే అపరిమితమైన ఆసక్తిని కలిగి వున్నాడు. ఆవిధమైన ఆసక్తే అతడిని 'స్పేస్ ఎక్స్' అనే సంస్థను స్థాపించే విధంగా చేసింది. ఈ రోజు ఆ సంస్థ పలు శాటిలైట్స్‌ను అంతరిక్షం లోకి పంపిస్తోంది. అమెరికన్ అంతరిక్ష పరిశోధన సంస్థ అయిన నాసా తమ యొక్క అంతరిక్ష పథకాలకు ఎలాన్ మస్క్ సంస్థ తోడ్పాటును పొందుతోంది. అదేవిధంగా ఆయన రూపొందించిన టెస్లా కారు, డ్రైవర్ లేకుండా వెళ్తుండే సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ కారు, అది అమెరికా దేశాన్నే ముందుకు నడిపిస్తోంది.

రే క్రాక్ : ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఆహారసంస్థ అయిన మెక్‌డోనాల్డ్ సంస్థను అభివృద్ధి చేసిన వ్యక్తి. అమెరికాలోని ఒకచిన్ననగరంలో బర్గర్స్‌ను అమ్ముతుండే ఓచిన్న బేకరీలా మొదలు పెట్టిన సంస్థను ప్రపంచవ్యాప్తంగా నూటికి పైగా దేశాలలో విస్తరింపజేశాడు. అయితే ఆ సంస్థను వేరే ఇద్దరు స్థాపించారు. మెక్ డోనాల్డ్ అనే పేరును విజయవంతమైన బ్రాండ్‌గా చేసి, పలు నగరాలలో బ్రాంచ్‌లను ప్రారంభించి, ఆహారాన్ని విక్రయించుదామనే ఆసక్తితో ఆ సంస్థను అభివృద్ధి పథంవైపుకు నడిపించిన వ్యక్తి రే క్రాక్. 50 యేళ్ళుదాటిన పిదప, తన ఆసక్తికి కార్యరూపాన్ని కల్పించి ఈవిధమైన సాధన చేశాడు. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మెక్‌డోనాల్డ్ బ్రాంచ్‌లలో 10 లక్షలమందికిపైగా పనులను చేస్తున్నారంటే, ఆ సంస్థ యొక్క బ్రహ్మాండాన్ని అవగతం చేసుకోవచ్చు.



బిల్ గేట్స్ : చిన్న వయస్సులో చక్కగా చదువుకోలేకపోయినప్పటికీ, ఆ వయస్సులోనే బిల్‌గేట్స్‌కు కంప్యూటర్ పట్ల అమితమైన ఆసక్తి. ఆయన చదువుకుంటున్న పాఠశాల, ఆయన తన ఆసక్తిని కొనసాగించేందుకు తగిన అనుమతిని అందించింది. తరగతి పాఠాలను వదిలేసి, ప్రయోగశాలలో కూర్చుని కంప్యూటర్లను గురించిన పరిశోధనలను చేయడం మొదలు పెట్టాడు. ఆ వయస్సులోనే కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌ను చేశాడు. వీడియో గేమ్‌లను రూపొందించాడు. కంప్యూటర్ ప్రతి ఇంట్లో ఉపయోగించబడుతుండే పరికరంలాగ మారబోతుందనే విషయాన్ని దీర్ఘదృష్టితో గ్రహించి, మైక్రోసాఫ్ట్ సంస్థను ప్రారంభించాడు. ప్రారంభంలో కొన్ని సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, ఆయన ఆసక్తే ముందుకు నడిపించింది. ఈరోజు ప్రపంచంలో అత్యంత ధనవంతుల పట్టికలో స్థానాన్ని పొందాడు.



ఓప్రా విన్‌ఫ్రో : నిరుపేద కుటుంబంలో పుట్టినప్పటికీ, చిన్నప్పట్నుంచి కథలను చెప్పడం, ఇతరులతో సంభాషించడంలో ఆసక్తిని పెంచుకుంది. అయితే అటువంటి ఆసక్తి ఎవరినైనా సాధకులుగా మార్చగలదా అంటూ ఆలోచించేవారు ఓప్రా జీవిత చరిత్రను తెలుసుకోవచ్చు. సంతోషకరమైన జీవితానుభవాలను చెప్పడం, ప్రముఖులను ఇంటర్వ్యూలు చేయడం అంటూ ఈ సమాజం కీర్తించేవిధంగా ప్రముఖ టెలివిజన్ యాంకర్‌గా అభివృద్ధిని సాధించింది. అమెరికన్ అధ్యక్షునితో మొదలుపెట్టి హాలీవుడ్ నటీనటుల వరకు, ఆమె ఇంటర్వ్యూ చేయడాన్ని గర్వాతిశయంగా భావిస్తున్నారు. తమ ఆసక్తికి కార్యరూపాన్ని కల్పించాలనుకునే సాధారణ మనుషులకు ఓప్రా విన్‌ఫ్రా ఒక ముందుస్తు ఉదాహరణ. ఆసక్తే ఆమెను అంతటి విజయాలను సాధించిన మహిళగా ఈ ప్రపంచం ముందు నిలబెట్టింది.

హోవర్ట్ షుల్జ్ : ప్రపంచ ప్రసిద్ధి చెందిన కాఫీ షాప్ వ్యవస్థగా స్టార్‌బగ్స్ సంస్థను రూపొందించిన వ్యక్తి. కాఫీకి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తుందనే ఆలోచనతో, అమెరికాలోని సియాటిల్ నగరం మార్కెట్లో నున్న ఒక చిన్న దుకాణాన్ని కొనుక్కున్నాడు. పలుచోట్ల దాని యొక్క బ్రాంచ్‌లను ప్రారంభించేందుకు ప్రయత్నించాడు. బ్యాంకులలో అప్పుకోసం 200 సార్లు ప్రయత్నించడం జరిగింది. ఏ ఒక్క ప్రయత్నం కూడ ఫలించలేదు. అయినప్పటికీ ఏమాత్రం కలత చెందకుండా, తన ఆసక్తి నుంచి వెనక్కి తగ్గకుండా స్నేహితుల నుంచి అప్పును స్వీకరించి సంస్థను అభివృద్ధి పరిచాడు. ప్రస్తుతం ప్రపంచములో 80కి పైగా దేశాలలో సుమారు 36 వేల స్టార్‌బగ్స్ బ్రాంచ్‌లు ఉన్నాయి. అడ్డంకులకు ఆందోళన చెందకుండా తన ఆసక్తిని కార్యరూపంలోకి తీసుకొచ్చిన ఒక సాధకుని గుర్తింపే ఆ సంస్థ.

మేరి కె.ఆష్ : సాధారణ కుటుంబంలో జన్మించి, 17 యేళ్ళ ప్రాయములో పెళ్లై, వరుసగా ముగ్గురు పిల్లలను కని, ఆ తరువాత భర్త విడాకులు ఇచ్చి వెళ్ళిపోయిన ఒకయువతి జీవితం ఎలాగ ఉంటుంది? ఏవేవో పనులను చేస్తూ, పిల్లలను పెంచేందుకు పోరాడింది. అప్పుడే తనకు విక్రయించే ప్రతిభ ఉన్నదనే విషయాన్ని గ్రహించింది. ఒక విక్రయ ప్రతినిధిగా విజయాలను సాధించింది. ఆ పని పట్ల ఆసక్తితో ఆమె ఎంత నిబద్ధతలో పని చేసినప్పటికీ, ఒక మహిళ అనే చిన్న చూపుతో ఎటువంటి పదోన్నతులను అందించకుండా, ఒక ప్రక్కన ఉంచేశారు. 'విక్రయించడం పట్ల ఆసక్తి కలిగిన మనమే వస్తువులను ఉత్పత్తి చేద్దాం' అనుకుని, తన 45 యేళ్ళ ప్రాయములో సొంతగా ఒక సంస్థను ప్రారంభించింది. ఆమె స్థాపించిన మేరి కె కాస్మాటిక్స్ సంస్థ, ప్రస్తుతం 5,000 మందికి ఉద్యోగ అవకాశాలను అందించింది. 'అమెరికన్ చరిత్రలో అత్యుత్తమ మహిళ' అంటూ ఆమెను కీర్తిస్తున్నారు.

టోని రాబిన్స్ : ఈయనకు ఏడేళ్ళ ప్రాయంలో, తల్లిదండ్రులు విడాకులను తీసుకున్నారు. అమ్మ, ఇంకొక పెండ్లి చేసుకున్న పిదప, ఆమె పెంచిన నలుగురు పిల్లలలో టోని రాబిన్స్ పెద్దవాడు. ఎప్పుడూ తిడుతునేవుంటుండే అమ్మ, మాటిమాటికీ బెదిరిస్తుండే కొత్త తండ్రికి మధ్యతన తమ్ముడు - చెల్లెళ్ళకు వంట చేసి పెడుతూ, వారిచేత తినిపిస్తూ శ్రద్ధగా చూసుకుంటుండే వాడు. అందుకోసం చిన్న చిన్న పనులను చేస్తుండేవాడు. పాఠశాల చదువును కూడ చదువుకోలేకపోయిన ఈయనకు, ఉపన్యాసకళ పట్ల అమితాసక్తి. తత్ఫలితముగా విక్రయ ప్రతినిధిగా మారడం జరిగింది. తన ప్రతిభతో ఆ రంగంలో నిరంతర కృషిచేసి 26 యేళ్ళ ప్రాయంలోపు కోటీశ్వరునిగా వారిపోయాడు. ఇప్పుడు ప్రేరణాత్మక ఉపన్యాసకునిగా పేరుప్రఖ్యాతులను పొందాడు. జీవితం మీకు ఎన్నెన్నికష్టాలను, ఇబ్బందులు పెట్టినప్పటికీ, మీ యొక్క ఆసక్తే మీ పురోగతికి పునాది అనే విషయానికి ఒక అత్యుత్తమ ఉదాహరణ టోని రాబిన్స్.

ధోని దగ్గర నేర్చుకోండి ఆసక్తిని!

భారత క్రికెట్ ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని పొందిన వీరుడు, ఎన్నో విజయ పరంపరలను సాధించిన కెప్టెన్, ఎటువంటి పరిస్థితులలోనైనా ఆందోళన చెందకుండా తన బాధ్యతలను నిర్వహిస్తున్నందువలన 'కెప్టెన్ కూల్' అని పిలువబడిన క్రికెట్ వీరుడు మహేంద్ర సింగ్ ధోని. విశ్రాంతి తీసుకుంటున్న తరువాత కూడ భారతీయులు కీర్తిస్తోన్న క్రికెట్ వీరుడు ధోని. సచిన్ టెండూల్కర్‌లాగ క్రికెట్ గురించి పెద్దగా ధోనికి తెలియదు. 'సాధారణంగా అందరూ ఆడుతున్నట్లుగానే నేను ఆడుతుంటాను. షాట్స్ కొడుతుంటాను. అందుకే నేను అందరికీ నచ్చుతుంటాను' అని ఒకసారి ధోనియే చెప్పాడు. అయితే ఆ ఫీల్డ్‌లో జయించేందుకు ఏం చేయాలనే విషయాన్ని గ్రహించిన వారిలో ధోనిలాగ ఏ ఒక్కరూ లేరు. ఆసక్తే ఆయనను అటువంటి ఉన్నతస్థాయికి చేరవేసింది.

ధోనిని తమ హీరోగా భావిస్తుండే పిల్లలు, ధోని నుంచి క్రికెట్‌ను మాత్రమే కాదు; జీవితానికి అవసరమవుతుండే లక్షణాలను కూడ నేర్చుకోవచ్చు. అటువంటి ఆసక్తికరమైన సంఘటనల సంగమమే ధోని జీవితం. 'ఏడు' అని ముద్రించబడిన భారతక్రికెట్‌జట్టు యొక్క వస్త్రమే ధోని యొక్క గుర్తింపు.

ఆ నెంబర్ సెవెన్ నుంచి నేర్చుకోవలసిన ఏడు పాఠాలు :

- ఇక్కడ ఒక విషయాన్ని విజయవంతంగా ప్రారంభించేందుకు పలువురు ఉన్నారు. అయితే విజయవంతంగా ముగిస్తుండే వారు కొంతమంది మాత్రమే. పలువురు సగంలోనే దారితప్పి, ఓటమిని అంగీకరించి తొలగిపోతుంటారు. నిర్ణయించుకున్న విషయం పట్ల దృఢచిత్తంతో ఉంటూ, చివరిక్షణం వరకు పోరాడుతూ విజయాన్ని అందుకుంటుండే కొంతమందిలో ధోని ప్రథమ స్థానంలో ఉన్నాడు. 'The Great Finisher' అంటూ క్రికెట్ ప్రపంచం ఆయనను కీర్తించేందుకు వెనుకనున్న కారణం ఇదే. ఒకపనిని శ్రద్ధాభక్తులతో, దృష్టిమళ్ళకుండా విజయవంతంగా ముగించడమనేది అరుదైన, అద్భుతమైన లక్షణం. ఖచ్చితంగా మనం ఆ క్షణాన్ని అభివృద్ధి పరుచుకోవాలనేది ధోని జీవితం చెబుతోన్న నిజం.
- ఒక సాధారణ పంప్ ఆపరేటర్ కుమారుడు మహేంద్రసింగ్ ధోని. క్రికెట్‌పట్ల తనకు ఉన్నటువంటి ఆసక్తి రైల్వేశాఖలో తనకు ఉద్యోగాన్ని అందించింది. ఒక పంప్ ఆపరేటర్ కుమారుడు రైల్వేశాఖలో ఉద్యోగం చేయడమనేదే ఒక గొప్ప అభివృద్ధే. కానీ, ధోని యొక్క కలలు, వాటిని దాటి చాల గొప్ప కలగా ఉన్నది. దొరికిన

దానితో తృప్తి చెందకుండా, ఎడతెగని ఆసక్తితో తన కలను నెరవేర్చుకునేందుకు కృషి చేయడం వలననే ఆయన తన కలను నిజం చేసుకున్నాడు. 'పెద్ద కలలను కనండి' అంటూ తన జీవనగమనం ద్వారా ధోని మనకు అవగతం చేస్తున్నాడు.

◆ ఇతరుల ప్రతిభాపాటవాలను చూస్తూ, ధోని ఈర్ష్యపడలేదు. అదేవిధంగా వాళ్ళ దగ్గరకు వెళ్ళి, 'దానిని ఎలాగ చేశారు?' అని అడిగి, తెలుసుకునేందుకు ధోని ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. ధోని అనగానే మనకు గుర్తుకు వస్తుండేది హెలీకాప్టర్ షాట్. మణికట్టు ఫ్లిక్ ద్వారా త్రిప్పుతూ బంతిని కొడితే, ఆ బంతి సిక్సర్‌కు ఎగురుతుంటుంది. ఆ షాట్‌ను ధోని , తన స్నేహితుని ద్వారా నేర్చుకున్నాడు. మనకు తెలిసిన విషయాలను తెలియనివారికి నేర్పించడం, తెలియని విషయాలను ఇతరుల నుంచి నేర్చుకోవడమనేది అత్యంతావశ్యకం. ఈ విషయం ధోని జీవితం మనకు చక్కగా అవగతం చేస్తోంది.

◆ తనకంటే వయస్సులో, అనుభవంలో పెద్దలను గౌరవించే మంచి లక్షణాన్ని ధోని అలవరచుకున్నాడు. భారతదేశపు అత్యుత్తమ క్రికెట్ కెప్టెన్‌లలో ఒకరైన సౌరవ్ గంగూలీ, తన చివరి పోటీని ధోని నేతృత్వంతో ఆడటం జరిగింది. అప్పుడు ఆయనకు తగిన గౌరవ మర్యాదలను అందించే విధంగా, ఆట చివరి క్షణాలలో గంగూలికి కెప్టెన్ బాధ్యతను అప్పగించాడు ధోని. గంగూలికి అపరిమితమైన ఆనందం. 'మనం ఎంతటి ఉన్నత స్థానములో ఉన్నప్పటికీ, వయస్సును, అనుభవాన్ని గౌరవించాలి' అనే విషయాన్ని ధోని అవగతం చేశాడు.

◆ జట్టును ముందుకు నడిపిస్తూ, పలు విజయాలను సాధించినప్పటికీ, ఎటువంటి పరిస్థితులలో తనొక కెప్టెన్ అనే గర్వాతిశయంతో ధోని ప్రవర్తించలేదు. కప్‌ను గెలుచుకున్న మరుక్షణమే, తన జట్టును పిలిచి, కప్‌ను వారికి అందిస్తుంటాడు. అంతేకాదు, విజయాన్ని సాధించినప్పుడు, తన జట్టు క్రీడాకారులను ముందు వరుసలో నిలిపి, తను వెనుక వరుసలో నిలబడివుంటాడు. అపజయాలు ఎదురైనప్పుడు, తను ముందుకొచ్చి బాధ్యతను స్వీకరిస్తుంటాడు. ఇదొక నిస్వార్థమైన లక్షణం, అందరూ తన దగ్గర్నుంచి నేర్చుకోవలసిన విషయం. ఇది విజయసారథుల లక్షణం.

◆ ధోని, మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మేనా, టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మేనా, లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మేనా, వికెట్ కీపరా, కెప్టెనా, వైట్‌బాల్ వీరుడా, రెడ్ బాల్ వీరుడా, దేనిలో అతను స్పెషలిస్ట్ అని అడిగితే, 'అన్నింటిలో అతను స్పెషలిస్ట్' అనేదే సమాధానం. ఒక రంగంలో తనకు ఇదే సరిగ్గా ఉంటుందనుకుంటూ, అందులోనే ఉండిపోతున్నట్లయితే, మంచిది కాదు. అన్ని ప్రయత్నాలను చేసి, ప్రతిభను అభివృద్ధి పరుచుకుని, వాటిలో విజయాలను సాధించాడు ధోని. పరిస్థితులకు తగినట్లుగా వేగము, వివేకముతో ప్రవర్తిస్తుండే ధోని ధోరణి, తగిన శ్రద్ధాభక్తులు ధోనిని విజయ శిఖరానికి చేరవేశాయి.



◆ ధోని తన ఆరోగ్యం పట్ల అమితమైన శ్రద్ధాభక్తులను కలిగి వుంటుంటాడు. చక్కగా వ్యాయామం చేస్తుంటాడు. పోషకాహారాన్ని తినడం వలన, తను కొట్టిన బంతులు ఎనిమిది దిక్కులకు ఎగిరాయి. ధోనిలాగ వేగాతివేగంగా రన్స్ చేయగల క్రీడాకారులు లేరు. తనకంటే పిన్న వయస్కులైనవారికి కూడ పరుగులతో ఓడిస్తుంటాడు ధోని. ఇందువెనుకనున్న కారణం, శారీరక ఆరోగ్యం. విజయం అనే లక్ష్యాన్ని అందుకునే మన పయనంలో మానసిక ఆరోగ్యం ఏ స్థాయికి ముఖ్యమైనదో, అదే స్థాయికి శారీరక ఆరోగ్యం కూడ ముఖ్యాతిముఖ్యం. ●

పాఠకుల స్పందన!

తేటతెలుపు 'విజేతలు' ప్రత్యేక సంచికను చదివాను. అన్ని పేజీలలో పురోగతికి మార్గనిర్దేశం చేసే సమాచారం. ప్రపంచంలో అత్యుత్తమ సాధకులలో ఒకరైన వారెన్ బఫెట్ జీవనశైలిని, విజయాన్ని అందుకునేందుకైన యుక్తులను ఉపయుక్తమైన చక్కని వ్యాసాలతో అందించిన తీరు ప్రశంసనీయం. రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు యొక్క సంపాదకీయం నా మనస్సులో బలంగా ముద్రించబడింది.

– లోగిశ చంద్రశేఖర్, సింహాచలం

'దేనిలోనైనా విజయాన్ని సాధించేందుకు నిరంతర కృషిని చేయాలి' అంటూ వివరించిన రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకుల సంపాదకీయం, విజయానికి మార్గనిర్దేశకాలు, ఏకాగ్రతతో కూడిన నిరంతర కృషి, ఏది విజయాన్ని అందిస్తుంది వంటి విషయాలతో కూడిన వ్యాసాలు, మా జీవితంలో విజయాలను సాధించేందుకు తగిన ప్రోత్సాహాలుగా ఉన్నాయి. ఇటువంటి ఉపయుక్తమైన సమాచారాన్ని అందించిన తేలుతెలుపు సంపాదక బృందానికి మనఃపూర్వక కృతజ్ఞతలు. మీ కృషి ఇలాగే కొనసాగుతుండాలి.

– జి. హరికృష్ణ, కరీంనగర్

పుట్టుకతోనే ఎవ్వరూ విజయసారథులుగా పుట్టడం లేదు. నిరంతర కృషితో పురోగమించి కీర్తిప్రతిష్టలను పొందుతున్నారు. అటువంటి విజయ సారథులను గురించిన ఉపయుక్తమైన సమాచారంతో మాకు అందించిన 'విజేతలు' ప్రత్యేక సంచిక అద్భుతం!

– బిళ్ళూరి అనిత, పాన్నూరు

ఆసక్తి వలన లభించే తెలివి!

ఉరిశిక్ష విధించబడి చెఱసాలలో ఉన్నప్పుడు కూడ పుస్తకాలను చదువుతూనేవున్న త్యాగి భగత్ సింగ్. ఉరిశిక్షను అమలుపరిచే ఉరి పీఠాన్ని చేరుకునేందుకు ముందు కూడ ఎటువంటి ఆందోళన లేకుండా ఒక పుస్తకాన్ని ప్రశాంతంగా చదువుతూ వున్నారు ఆయన. రేపు మరణం అని తెలిసినప్పటికీ, ఈరోజు తనకు ఆసక్తివున్న పనిని చేసాడు భగత్‌సింగ్.

తమ పనిపట్ల ఆసక్తిని కలిగివున్న మనుషులు ఈవిధంగానే లక్ష్యాన్ని నిర్ణయించుకుని, దానిని సాధిస్తుంటారు. తమకు ఆసక్తి కలిగిన విషయాన్ని గురించిన సమాచారాన్ని వెదికి వెదికి చదువుతుంటారు. నేర్చుకుంటుంటారు. ఆ రంగంలో ఒక నిపుణునిగా మారేందుకు ఆశపడుతుంటారు. కాఫీని రుచి చూచి, దాని యొక్క క్వాలిటీని చెప్పేందుకు కొంతమంది నిపుణులు

ఆసక్తిని గ్రహించడం ఎలాగ?

ఎక్కువమంది తమకు దేనిపట్ల ఆసక్తి ఉన్నదనే విషయాన్ని గ్రహించడం లేదు. దానిని తెలుసుకోవడం ఎలాగ? దేనిని కోల్పోయినప్పటికీ, మీరు ఒంటరిగా, శోకతప్త హృదయంతో ఉంటున్నారా? అటువంటప్పుడు, ఆ విషయం పట్ల మీకు ఆసక్తి ఉన్నదని అర్థం. ఆహారం, నిద్ర, దుస్తులు వంటి దైనందిన విషయాలను వదిలేయండి. స్నేహితులతో సంభాషించడం, పుస్తక పఠనం, ఒక పనిని ఇష్ట పూర్వకంగా చేయడం, ఎవరికో నేర్పించడం, సామాజిక సేవ, యాత్రలు చేయడం, వాహనాన్ని నడపటం... ఈ విధంగా దేనినైనా కొన్నాళ్ళపాటు చేయకుండా ఉంటున్నప్పుడు, దేనినో కోల్పోయినట్లుగా భావిస్తున్నారా? కాబట్టి ఆ విషయంపట్ల మీకు ఆసక్తి అధికంగా ఉన్నదని అర్థం.

ఒకరికి కారు నడపడం ఇష్టంగా ఉండవచ్చు. అయితే, వారంలో ఆరు రోజుల పాటు, రోజూ ఎనిమిది గంటలపాటు కారును నడుపుతూనే ఉన్నప్పటికీ అతనికి అలసటగా అనిపించకపోయినట్లయితే, అతనికి ఆ పనిపట్ల అధికమైన ఆసక్తి అని అర్థం. ఈ విధంగా ఒకరికి ఏ పనిపట్ల ఆసక్తి అధికంగా ఉన్నప్పటికీ, అతను, తనను తాను కొన్ని ప్రశ్నలను సంధించుకోవాలి.

ఇంకా ఐదు లేక పది సంవత్సరాల తరువాత కూడ నాకు ఇదేవిధమైన ఆసక్తి ఈ విషయంపట్ల ఉంటుందా? ఈ ఆసక్తి నాకు ఏమి ఇస్తుంది? డబ్బునా లేక సంతోషాన్ని మాత్రమేనా? సంతోషం మాత్రమే అయినట్లయితే, మరి డబ్బులను సంపాయించేందుకు నేనేం చేయాలి? ఈ ప్రశ్నలకు తగిన జవాబులను తెలుసుకుని, మీ ఆసక్తిని కొనసాగించండి.

'మీకు దేనిపట్ల ఆసక్తి వున్నదో, దానినే చేయండి. డబ్బు దానంతటకు అదే వస్తుంది' అంటూ పలువురు ఉత్సాహపరుస్తుంటారు. ఆసక్తితో ఒక సామ్రాజ్యాన్ని రూపొందించి కొన్ని కోట్లకు అధిపతులైన ధనవంతులను ఇందుకు తగిన ఉదాహరణలుగా చూపించవచ్చు. కానీ, కేవలం ఆసక్తి మాత్రమే అందరికీ అన్ని సమయాలలో డబ్బులను సంపాయించి, అందించదు.

ఉన్నారు. ఒక గుక్క త్రాగగానే, ఆ కాఫీ పొడి చేసిన కాఫీ విత్తనాలు ఏ భూమిలో పండించడం జరిగింది, దాని నాణ్యత ఎలాగ ఉన్నది, అది ఏ స్థాయికి ప్రజలకు నచ్చుతుందనే విషయాన్ని చెబుతుంటారు. పప్పుచారు పొంగుతున్నప్పుడే, దాని వాసన పీల్చుకుని 'కొంచెం ఉప్పు తక్కువగా ఉంది' అని చెప్పేవారూ ఉన్నారు. వారి మస్సులలో నున్న ఆసక్తే, వారిని ఆ యా రంగాలలో నిపుణులుగా మార్చేస్తోంది.

ఆసక్తితో జీవించండి!

మీకు ఏ పనిని చేయడంలో తగిన ప్రతిభ ఉన్నది, ఏది మీకు డబ్బులను సంపాయించి పెడుతోంది, మీ యొక్క ఏ పని సమాజానికి మంచిని చేస్తోంది, దేని పట్ల మీకు అమితమైన ఆసక్తి... ఈ నాలుగు విషయాలను బాగా పరిశీలించాలి. ఒకరు ఈ నాలుగు విషయాలను చేయాలి. చాలా అరుదుగా కొంతమందికి ఆసక్తి, ప్రతిభ ఒకే విషయంలో ఉంటుంటాయి. తత్ఫలితంగా డబ్బులు కూడ అందుతుంటాయి. తద్వారా వారు సమాజానికి సాయపడుతుంటారు. అందరికీ ఈవిధంగా జరుగదు.

జీవితానికి సంబంధించిన పథక రచన చేసి, ఈ లక్ష్యాలను ఈ సమయంలోపు సాధించాలనే కాలనిర్ణయ పట్టికను వేయండి. అందుకు తగినవిధంగా జ్ఞాన సంపదను, ప్రతిభాపాటవాలను అభివృద్ధిపరుచుకోండి. స్పష్టతతో కార్యనిర్వహణ చేయండి. ఆ పనిలో నిరంతర కృషిని, దృఢత్వాన్ని చూపించండి. మీరు అనుకున్నది సాధించడం జరుగుతుంటుంది.

ఆసక్తి వేరువిధం... ప్రతిభ వేరువిధం...!

మీకు ఏది బాగా నచ్చుతుంది? ఏ పనిని మీరు ప్రతిభావంతముగా చేయగలరు? - ఈ రెండు ప్రశ్నలకు ఒకేవిధమైన జవాబు చెప్పేవారు తక్కువ. క్రికెట్ చాలామందికి నచ్చుతుంది. అయితే, వారికి ప్రతిభావంతంగా ఆడటమనేది కుదరదు. పాడటం, నాట్యం చేయడం పలువురికి నచ్చిన విషయాలు. అయితే, గొంతు సరిగ్గా ఉండదు. నాట్యంలో తగిన శిక్షణను పొందరు.

మరికొంతమందికి, ఒక ప్రత్యేకించిన విషయంలో అసాధారణమైన ప్రతిభ ఉంటుంది. అయితే, ఆ పనిపట్ల వారికి ఏమంత ఆసక్తి ఉండదు. ఒక్కరోజే కూర్చుని చదువుతూ 60 మార్కులను పొంది, ఉత్తీర్ణతను సాధించే విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు. వారు సంవత్సరమంతా చక్కగా చదివినట్లయితే, రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని పొందవచ్చు. అయితే, వారు ఆ విషయంపట్ల ఏమంతగా ఆసక్తిని చూపించరు. చక్కగా పరుగులు పెట్టే ప్రతిభగలవారు, పద్ధతి ప్రకారం శిక్షణను పొందినట్లయితే, పతకాలను పొందగలరు, అయితే ఆ విషయంపట్ల ఏమాత్రం ఆసక్తిని చూపించకుండా, వేరే ఏవేవో చేస్తుంటారు.

ఈవిధంగా ఆసక్తి, ప్రతిభాపాటవాలు కలిసిపోని సందర్భాలలో ఒకరు ఏం చేయాలి? దేనిపట్ల అమితమైన ఆసక్తి ఉన్నదో, ఆవైపే వెళ్ళడమే మంచిది. ఆసక్తితో కూడిన ఒక పనిలో వారు సులభంగా ప్రతిభాపాటవాలను అభివృద్ధి చేసుకోవచ్చు. ప్రతిభ చూపించే రంగంలో ఆసక్తి లేకపోయినట్లయితే పురోగతే ఉండదు.

ఆసక్తే డబ్బులను సంపాయించి పెడుతుందా?

కొన్ని విధాలైన ఆసక్తులు తేలిగ్గా మానసిక తృప్తిని అందిస్తుంటాయి. డబ్బులను అందించవు. కొన్ని ఆసక్తులు ఖర్చులు పెడుతుంటాయి. ఒకతను పియానో వాయించడం పట్ల ఆసక్తిని కలిగివున్నట్లయితే, దానిని కొనడం నుంచి నేర్చుకునేంత వరకు అన్నీ ఖర్చుతో కూడుకున్న విషయాలే. అందరికీ అది డబ్బులను అందించడం లేదు. ఈవిధంగా పలు ఉదాహరణలను చెప్పొచ్చు. ఈ విషయాలను అవగతం చేసుకోవడమనేది తప్పనసరి.

అందుకే చాలామంది డబ్బులను సంపాయించేందుకు ఒక వ్యాపారం లేక పరిశ్రమను చేస్తున్నారు. సదరు ఆదాయంలో ఒక భాగాన్ని తమ ఆసక్తిని వ్యక్తీకరించే విషయాల కోసం ఖర్చు చేస్తున్నారు. ఇందులో ఎటువంటి తప్పు లేదు.

ఆసక్తే పునాది!

ప్రసిద్ధి చెందిన భవనశిల్పి (ఆర్కిటెక్ట్) క్రిస్టోఫర్ రెన్, ఆయన జీవితంలో జరిగినట్లుగా ఒక సంభవాన్ని చెబుతుంటారు. లండన్ మహానగరం ఒక అగ్నిప్రమాదంలో ధ్వంసమైనప్పుడు, పాత భవనాలను మరలా పునర్నిర్మించే పని జరిగింది. పురాతనమైన పవిత్ర చర్చ్‌ను మరలా రెన్ పునర్నిర్మించాడు.

ఒకరోజు ఆ పని జరుగుతోన్న ప్రదేశానికి రెన్ వెళ్ళాడు. తను ముందుగా చూసిన కార్మికునితో ''ఏం చేస్తున్నావు?'' అని అడిగాడు. అతను ''నేను పని చేస్తున్నాను'' అని జవాబిచ్చాడు. రెండవ కార్మికుడిని ఇదే ప్రశ్నను అడిగినప్పుడు, ''నేను రాళ్ళను పేర్చిపెడుతూ గోడను కడుతున్నాను'' అని చెప్పాడు. మూడవ కార్మికుడు, ''నేను ప్రభువుకు చర్చ్‌ను నిర్మిస్తున్నాను'' అని జవాబిచ్చాడు.

ఆ ముగ్గురు కార్మికులలో మూడవ కార్మికుడే ఆసక్తితో పని చేస్తున్నాడని భావించవచ్చు. కానీ, అలా భావించేందుకు కుదరదనేదే నిజం. మిగతా ఇద్దరికీ తమ పని యొక్క ఉన్నత లక్ష్యాన్ని గురించి తెలియకపోవచ్చు. అయితే, వారు నిరంతర ప్రయత్నముతో కృషి చేసినట్లయితే, వారు కూడ ఆసక్తితో పని చేస్తున్నవారే. ముగ్గురూ చేస్తున్నది ఒకేవిధమైన పనే. కానీ, వారి యొక్క దృక్కోణాలే వేర్వేరు విధం. ''నేను పని చేస్తున్నాను'' అని చెప్పిన వ్యక్తి, రాళ్ళను చక్కగా పెట్టి గోడ కట్టడములో నిపుణునిగా ఉండొచ్చు. రెండవ వ్యక్తి కూడ అదేవిధంగా ఉండొచ్చు. అయితే తాము చేస్తోన్న పనులను పరిపూర్ణముగా చూసే దృక్కోణం వారిలో లేకపోవడమనేదే ఒక లోపం. అటువంటి లోపాలను దరికి రానీయరాదు.

ఒక కార్యనిర్వాహకుడు, తన దగ్గర పని చేసేవాళ్ళందరి మనస్సులలో ఆసక్తిని మొలకెత్తేవిధంగా చేసేందుకు కుదరదు. అయితే వారు చక్కగా పని చేయడాన్ని రూఢీ చేయవచ్చు.

'ఒకతను పనిని ఎంతగా ఇష్టపడినప్పటికీ, ఆ పని లేక సంస్థ సదరు కార్మికుడిని అభిమానించవు'' అని చెబుతుంటారు. అది నిజం కాదు. ఆసక్తితో పనులను చేసే ఎవరికైనా సరే, అందుకు తగిన ఫలితం ఖచ్చితంగా లభిస్తుంది. కొన్ని కొన్ని సమయాలలో అది నేరుగా లభించకపోవచ్చు. కాబట్టి ఈ విషయాన్ని అవగతం చేసుకోవాలి.

కాలగమనంలో ఏర్పడే మార్పులకు తగినవిధంగా పనులు, వ్యాపారాలు మారుతూనేవున్నాయి. కుళాయిని ఏర్పాటు చేయాలంటే, గతంలో కొంతమంది కార్మికులు వచ్చి గుంటను త్రవ్వాలి. ప్రొక్లైన్, క్రేన్ వంటి యంత్రాలు వచ్చిన తరువాత ఆ పనికి కార్మికుల అవసరం లేకుండా పోయింది. 25 సంవత్సరాలకు ముందు ఎస్.టి.డి. బూత్‌ను నడపడం లాభదాయకమైన వ్యాపారం. చరవాణి రాగానే అవి కనుమరుగైపోయాయి. నేడు మన కళ్ళముందున్న పలు విధాలైన పనులు రానున్న 25 సంవత్సరాలలో కనుమరుగైపోతాయని సాంకేతిక నిపుణులు చెబుతున్నారు. అయితే వాటికి బదులుగా కొత్త పనులు రూపొందడానికి అవకాశాలు ఉన్నాయి. 'భవిష్యత్తులో కంప్యూటర్ రంగం ఇన్ని కోట్లమందికి ఉద్యోగ అవకాశాలను అందిస్తుంది' అని 50 సంవత్సరాలకు ముందు ఏ ఒక్కరూ ఆలోచించి ఉండరు కదా!

ఏ పనిని చేసినప్పటికీ, దానిని ఆసక్తితో చేస్తూ, కాలానుగుణ మార్పులకు తగినవిధంగా నేర్చుకోవడమే ఒకరిని ఎప్పుడూ అర్హత గల వ్యక్తిగా మార్చుతుంటుంది. మీ యొక్క ప్రతిభ, ఈ సమాజం యొక్క ఎదురుచూపులకు తగినవిధంగా సరిగ్గా ఉంటుండాలి. అదే మీకు సంపాదనను, పురోగతిని అందించే ఉద్యోగ అవకాశంలాగ ఉంటుంటుంది. దానిపట్ల ఆసక్తిని ఏర్పరచుకోవడమే జీవితంలో ప్రశాంతతకు ప్రధాన కారణంగా ఉంటుంది. ●

అది లోపల ఉన్నది!

పబ్లిక్ పరీక్షను వ్రాసే చోట, వేర్వేరు విధమైన విద్యార్థినీ విద్యార్థులను చూడవచ్చు. కొంతమంది పరీక్ష సమయం ముగిసేందుకు ఐదు నిముషాల ముందుగానే జవాబులను వ్రాసి ముగించి, అన్నింటికీ జవాబులను వ్రాసామా? లేదా? అనుకుంటూ ఒకసారి పేజీలను త్రిప్పి చూస్తుంటారు. వారు అత్యంత శ్రద్ధగా పరీక్షను వ్రాస్తుండే విద్యార్థినీ విద్యార్థులు. ఇంకొంతమంది, ఎగ్జామినర్ వచ్చి జవాబు పేజీలను లాక్కునేంతవరకు వ్రాస్తూనేవుంటారు. వీరు ఆందోళనతో పరీక్షను వ్రాస్తుండే విదార్థినీ విద్యార్థులు.

కొంతమంది విద్యార్థినీ విద్యార్థులు, గంట మ్రోగగానే ఖచ్చితంగా తమ జవాబు పేపర్లను మడతపెట్టి ఎగ్జామినర్‌కు అందిస్తుంటారు. వారు దేనిని సరిచూసుకోవలసిన పని లేదు. అన్ని ప్రశ్నలకు జవాబులను కరెక్ట్‌గా వ్రాసి వుంటారు. రెండున్నర గంటల సమయంలో పరీక్షను ఏవిధంగా వ్రాసి ముగించాలనే విషయమై చక్కగా పథక రచన చేసుకుని వస్తుంటారు. అందువలననే సూచించిన సమయం లోపు వారు పరీక్ష వ్రాసేందుకు కుదురుతోంది. ఎందుకంటే, వారు అత్యంత ఆసక్తితో పరీక్ష వ్రాసేందుకు వచ్చినవారు. వారి మనస్సులలో అన్ని విషయాలకు సంబంధించి ఖచ్చితమైన ప్రణాళిక ఉంటుంటుంది.

అయితే, ఈవిధంగా ఆసక్తితో ఏ పనినైనా చేస్తుండేవారినే ఈ సమాజం తప్పు తప్పుగా అంచనా వేస్తోంది. మానవ సమాజం దర్శించుకున్న గొప్ప పలువిధ సంగీత శ్రేణులు ఈ ప్రపంచాన్నే తన్మయత్వములో ముంచేశాయి. అయితే, మోజార్ట్ తండ్రి, చిన్నప్పట్నుంచి ఆయనను ఒక సోమరిపోతు లాగానే చెబుతుండేవాడు. ఎన్నోసార్లు మోజార్ట్‌పై తిట్ల దండకాన్ని కురిపిస్తుండేవాడు. ఒకసారి తన కుమారునికి ఆయన వ్రాసిన ఉత్తరంలో 'ఒక్కసారి నీ అంతరాత్మను ప్రశ్నించుకో! సోమరితనం నీ జన్మలక్షణంగానే ఉంది అనే విషయం నీకు అర్థమవుతుందని అనుకుంటున్నాను'' అని వ్రాసాడు.



నిజం చెప్పాలంటే, మోజార్ట్ సోమరిపోతు కాదు. ఏ పనిని చేసినప్పటికీ, దానిపట్ల ఆసక్తితో నిరంతర కృషి చేస్తుండేవాడు. ఆయన ఆలోచనలు ఆ పనిని గురించే ఉంటుంటాయి. అందుకే ఏ పనినైనా చివరి నిముషం వరకు చేస్తూనేవుండేవాడు. ఈవిధంగా ఏ పనినైనా చివరినిముషం వరకు చేస్తూవుండటం వల్లనే ఆయనకు సోమరిపోతు అనే పేరు లభించింది. అయితే ఆయన ఏ పనినైనా సరిగ్గా, పూర్తిగా చేస్తుండేవాడు.

ఒకసారి మోజార్ట్ ఆస్ట్రియా మహారాజు రెండవ జోసెప్ సభా ప్రాంగణంలో సంగీత కచ్చేరిని నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ప్రారంభమయ్యే చివరిక్షణం వరకు అందుకు సంబంధించిన సంగీత సూచిక గురించి ఆలోచిస్తూనే వున్నాడు. తత్ఫలితంగా సమయానికి ఆయన దానిని వ్రాయలేకపోయాడు. అయితే వేదికపైన తనకు ఎదురుగానున్న ఫలకంపై ఒక తెల్లకాగితాన్ని పెట్టుకుని, అందులో సంగీత సూచిక ఉన్నట్లుగా భావిస్తూ, దానిని చూస్తూ వాద్యకారులకు సైగలు చేశాడు. ఆయన నిర్వహించిన సంగీత కచ్చేరీలలో అదే అత్యుత్తమమైన కచ్చేరిగా పేరుపొందింది. ప్రేక్షకులు అద్భుతమైన కచ్చేరి అంటూ ప్రశంసలను కురిపించారు.

కార్యక్రమం ముగియగానే మోజార్ట్‌ను సత్కరించడానికి వేదికపైకి వచ్చిన మహారాజు, అక్కడ మోజార్ట్ పెట్టుకున్న సంగీత సూచికను అమిత ఆసక్తితో తొంగి చూశాడు. అక్కడ సంగీతసూచికకు బదులుగా తెల్లకాగితమే ఉండటాన్ని చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనైన మహారాజు, ''ఎటువంటి సంగీత సూచిక లేకుండా మీ సంగీతం ఎక్కడ నుంచి వచ్చింది?'' అని ప్రశ్నించాడు. అప్పుడు మోజార్ట్ తన తలను చూపించి ''ఇక్కడ నుంచి'' అని చెప్పాడు.

ఆసక్తి ఉన్నట్లయితే, అన్నీ మనస్సులో నిక్షిప్తమై ఉంటుంటాయి. ఆసక్తే ఒకరిని తనకు ఇష్టమైన రంగంలో పురోగమించేవిధంగా చేస్తుంటుంది. ఆ రంగంలో వారికి తిరోగమనమే ఉండదు. ●

చిట్టి పొట్టి చిన్నారులలో ఆసక్తిని పెంపొందించుదాం!

ఒక చిన్న నగరంలో చెక్కల వ్యాపారాన్ని చేస్తున్నాడు ఒకతను. వంశపారంపర్యంగా ఆ కుటుంబ సభ్యులు చేస్తోన్న వ్యాపారం అది. 'నా తరువాత ఈ వ్యాపారాన్ని నువ్వే చేయాలి' అంటూ తన ఏకైక కుమారునికి చిన్నప్పుడే నూరిపోశాడు అతను, ఆ వ్యాపారాన్ని చేయడాన్ని నేర్చుకున్నప్పటికీ, దానిపట్ల ఆసక్తిని చూపించలేదు. అందులో తనకు ఎటు వంటి పురోగతి ఉండదని భావించాడు.

పాఠశాల ప్రాయంలోనే అతనికి వంటలు చేయడమంటే అమితమైన ఇష్టం. తల్లికి ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో, తనే ఇంట్లో వంటలను చేస్తుంటాడు. ఆవిధంగా తనకు వంటలపట్ల ఆసక్తి అనే విషయాన్ని గ్రహించాడు. తండ్రి మరణం తరువాత ధైర్యంగా ఆ చెక్కల దుకాణాన్ని విక్రయించి, ఆ డబ్బులతో ఒక చిన్న భోజనశాలను ప్రారంభించాడు. రుచికరమైన అతని వంటలను తినేందుకు జనం గుంపులుగా గుంపులుగా రావడం జరిగింది. వివాహం వంటి శుభ కార్యాలకు వంటలు చేయవలసినదంటూ అతనికి అవకాశాలు లభించాయి. ఒక్కొక్క దశగా ఆ భోజనశాల అభివృద్ధి చెందుతూ, ఆ చిన్న నగరంలో పెద్ద భోజనశాలగా మారిపోయింది. అతని దగ్గర 500 మంది పనులను చేస్తున్నారు.

పిల్లలను బాల్యప్రాయంలోనే 'నువ్వు భవిష్యత్తులో ఈ పనినే చేయాలి' అంటూ గుర్రానికి కళ్ళెం కట్టినట్లుగా చేయకుండా, వారి యొక్క ఆసక్తిని గ్రహించి, ఆ దిశలో వారిని నడిపించాలనే విషయాన్ని అవగతం చేసే కథ ఇది. పిల్లల యొక్క ఆసక్తిని గ్రహించి, పెంపొందించేందుకు ఏం చేయాలి?

◆ పిల్లలు దేనిలోనైనా విజయాన్ని సాధించినప్పుడే, వారిని పలువురు తల్లిదండ్రులు అభినందిస్తుంటారు. 'సూపర్, మంచి మార్కులను సాధించావు', 'వెరీగుడ్, రన్నింగ్‌లో ఫస్ట్ ప్రైజ్‌ను పొందావు' అంటూ వారి యొక్క విజయాలను మాత్రమే కీర్తించడం పద్ధతి కాదు. కొన్నికొన్ని విషయాలలో వారు ప్రయత్నించి ఓడిపోయివుండవచ్చు. వారి ప్రయత్నాలను పొగడాలి. పలు పాఠశాలల్లో ఏదైనా ఒక పోటీలో పాల్గొన్నందుకే 'పాల్గొన్న క్రీడాకారుడు' అంటూ ధృవపత్రాన్ని అందిస్తుంటారు. పిల్లలను ఉత్సాహపరిచేందుకు చేస్తోన్న ప్రయత్నం ఇది. వారి యొక్క ప్రయత్నాన్ని, పురోగతిని అలక్ష్యం చేయకుండా ప్రశంసిస్తుండాలి.

◆ పిల్లలు కొత్త కొత్త విషయాలను చేసేందుకు ప్రయత్నిస్తున్నప్పుడు, 'ఇది నీకు తెలియదు. వద్దు' అంటూ అడ్డుపడకూడదు. ఆ విషయం వారి పురోగతికి సాయపడుతుందని అనుకున్నట్లయితే, ఖచ్చితంగా వారిని ప్రోత్సహించాలి. రిస్క్ తీసుకునే వారి యొక్క ధైర్యాన్ని అభినందించండి. విజయాన్ని మాత్రమే ప్రశంసించాలనేమీ లేదు. చిన్న చిన్న విషయాలకు కూడ అభినందించాలి.

◆ 'నావల్ల కుదురుతుంది' అనే మనోభావాన్ని పిల్లల మనస్సులలో బలపరచండి. 'ఇది చేసేందుకు కుదరదు' అంటూ వారు వెనక్కి తిరిగే పరిస్థితులు ఏర్పడకూడదు. కఠోర శ్రమతో, నిరంతర ప్రయత్నముతో మీరు సాధించిన సందర్భాలను వివరించి చెప్పి, వారిని ప్రోత్సహించండి.

◆ పిల్లల మనస్సులలో రకరకాలైన భయాలు తలెత్తుతూ ఉంటాయి. ఆ విధమైన భయాలతో వారు వెనక్కి తగ్గకూడదు అటువంటి పరిస్థితులలో పిల్లలకు తల్లిదండ్రులే మార్గనిర్దేశం చేయాలి. ఒక్కొక్కసారి వారు భయం నుంచి బయటపడుతున్నప్పుడు, ఆ విషయాన్ని సమయం, సందర్భాలకు తగినవిధంగా చెబుతూ, వారి మనస్సులలో ధైర్యాన్ని బలపరచాలి. తత్ఫలితంగా వారు ధైర్యవంతులుగా మారిపోతుంటారు.

◆ పిల్లలలో ధైర్యాన్ని, ఆసక్తిని పెంచేందుకు సరైన ప్రశ్నలను అడగండి. 'అంతకుముందు చేయడానికి నువ్వు భయపడిన విషయాన్ని ఇప్పుడు నువ్వు సులభంగా చేస్తావా?', 'ఏదైనా చేయాలంటే నీకు భయంగా ఉన్నదా?' ఆ భయాన్ని పోగొట్టాలంటే నీకు, నేను ఏవిధంగా సాయం చేయాలి?', 'ఇంతగా భయపడుతున్నావే? ఆ భయానికి ఏదైనా కారణం ఉన్నదా?', 'ఇదేవిధంగా నీ స్నేహితులు భయపడినట్లయితే, వారిని ఏవిధంగా ఓదార్చుతావు?' అంటూ ప్రశ్నలను సంధించండి.



◆ ఊరకనే సలహాలను చెబుతుండటం వలన ఎటువంటి ఫలితము ఉండదు. అవి వారి మనస్సులలో ఎటువంటి మార్పులను కలిగించవు. సలహాలను ఇవ్వడానికి బదులుగా వారితో సంభాషించండి. వారు ఎటువంటి సందిగ్ధత లేకుండా తమ భయాందోళనలను మీతో చెప్పుకునే విధంగా ప్రవర్తించండి. వారు మీతో మాట్లాడుతున్నప్పుడు కోపముగా, విసుగ్గా అడ్డుపడినట్లయితే, ఆపైన వారు మాట్లాడటాన్ని నిలిపివేస్తుంటారు.

◆ ఏ పనినైనాసరే, బలవంతపెడుతూ చేయించకూడదు. 'స్విమ్మింగ్ పూల్‌ను చూసి భయపడుతుండే చిన్నారిని బలవంతంగా పట్టుకుని స్విమ్మింగ్‌పూల్‌లోకి నెట్టివేస్తే తనంతటకు తనే ఈతను నేర్చుకోవడం జరుగుతుంది' అని గ్రామీణ ప్రాంతాలలో చెబుతుంటారు. అయితే, అటువంటి మొరటుతనం ఆ చిన్నారికి నీటిపట్ల మరింత భయాన్ని కలిగిస్తుంటుంది. ఆ తరువాత ఈత కొలను వైపుకు రావడానికే భయపడుతుంటారు. తల్లిదండ్రులు ఈత కొడుతూ, ''ఇది ఎంత జాలీగా ఉందో తెలుసా?'' అంటూ వారి మనస్సులలో ఆసక్తిని కలిగించాలి. ఏమంత లోతుగాలేని కొలనులలో పిల్లలు నీళ్ళల్లో ఆడుకునేవిధంగా అనుమతించండి. మెల్లమెల్లగా వారికి ఈత పట్ల ఆసక్తి కలుగుతుంటుంది. బలవంతపెడుతూ నేర్పిస్తున్నట్లయితే, వారికి విరక్తి భావనే కలుగుతుంటుంది.

◆ లెక్కల పాఠాన్ని చూసి చిన్నారి భయపడుతోందా? ఇంట్లో కూర్చోబెట్టి కొన్ని లెక్కలను చేయించండి. కొత్త ఉపాధ్యాయుని చూసి చిన్నారి భయపడుతోందా? మిమ్మల్ని సదరు అధ్యాపకునిగా భావించమని చెబుతూ మాట్లాడండి. మెల్లమెల్లగా వారిలో భయం తొలగిపోతుంటుంది. భయాన్ని కలిగించే ఏ విషయాన్నైనా అలవాటు చేసుకుంటే భయం మాయమైపోతుందనే విషయాన్ని వారికి అవగతం చేయండి. ఆవిధంగా వారితో మాట్లాడినందువలన వారు, ఉపాధ్యాయులతో సహజంగా కలసిపోతుంటారు.

◆ సైకిల్‌ను త్రొక్కడానికి చిన్నారి భయపడుతోందా? గతంలో భయపడిన ఒక విషయానికి సంబంధించి ప్రస్తుతం ఉత్సాహంగా ప్రవర్తిస్తున్నారా? ఆ భయాలను మరచిపోయారా? ఆ విషయాన్ని గురించి గుర్తుచేయండి. సైకిల్‌ను నడపటం వలన లభించే సంతోషాలను గురించి వివరించండి. ''నీ ఫ్రెండ్స్ అందరి దగ్గర నీ వీరత్వాన్ని గురించి గొప్పగా చెప్పుకోవచ్చు'' అంటూ వారిని ఉత్సాహపరచండి. వారిలో ఆసక్తి పెరుగుతుంటుంది. తద్వారా సైకిల్‌ను త్రొక్కడానికి ఏమాత్రం భయపడకుండా శిక్షణను పొందుతుంటారు. వారి మనస్సులలోని భయాలు మాయమైపోతుంటాయి.

◆ పిల్లలను ఇతరులతో పోల్చుతూ అవమానపరుచకూడదు. అదేసమయంలో వారి మధ్య పోటీతత్త్వాన్ని ఆరోగ్యవంతమైన రీతిలో ఏర్పరచడం తప్పు కాదు. ''బాగా పరుగెత్తుతూ, స్కూల్లో జరిగే పరుగు పందెంలో అందరి కంటే స్పీడుగా నువ్వు పరుగెత్తి, మొదటి బహుమతిని గెలుచుకోవాలి'' అని చెప్పడం వలన వారిలో ఆసక్తి పెరుగుతుంటుంది. సాధించాలనే ఆసక్తి బలపడుతుంటుంది.

◆ పిల్లలు పెరిగే కొలదీ పలు విషయాలను నేర్చుకోవలసి ఉంటుంది. ఒక్కొక్కదానిని గురించి వారికి చక్కగా వివరించండి. 'ఇది నావల్ల కుదురుతుందా?' అనే విధమైన సందేహం వారి మనస్సులలో తలెత్తినట్లయితే, ఆశావహమైన భావనతో వారితో మాట్లాడుతూ, వారి యొక్క ఆత్మవిశ్వాసాన్ని బలపరచండి. ఇదే వారిలో ఆసక్తిని పెంచుతుంటుంది. వారు పారవశ్యంతో ఏ పనినైనా ఉత్సాహముగా చేయడాన్ని మొదలుపెడుతుంటారు.

◆ పిల్లలు స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే స్థాయికి చేరుకోవాలి. ఎప్పుడూ పిల్లలు, తల్లిదండ్రుల సలహాల కోసం ఎదురుచూస్తూ ఉండకూడదు. ఒక్కొక్క విషయాన్ని గురించి, వారే ఆలోచించి, స్వంత నిర్ణయాలను తీసుకుంటున్నప్పుడు వారి మనస్సులలో సహజసిద్ధంగా ఆసక్తి పెరుగుతుంటుంది. ●

పనులను ఆసక్తితో చేయండి!

"ఆశించిన పని దొరకలేదు... అందుకే దొరికిన పనిని చేస్తున్నాను'' అనే భావనతో ఉద్యోగాలకు వెళ్తుండే పలువురు, ఆ పనిపట్ల ఆసక్తితో ఉండరు. గుంపులో ఒకరిగా ఉంటూ, సమయాన్ని నెట్టుకుంటూ వస్తూ 'నేనూ ఉద్యోగానికి వెళ్తున్నాను' అంటూ ఎటువంటి భావోద్వేగం లేకుండా చెప్పడానికీ, 'ఈ సంస్థలో నేను ఈవిధంగా ఒక బాధ్యత వహిస్తున్నాను' అని సంతోషంగా చెప్పడానికీ మధ్య తేడా ఉంది.

బ్రతుకు తెరువు కోసం వేరే దారిలేక పని చేస్తుండేవారు, దానిని ఏదో ఒకవిధంగా చేస్తుంటారు. ఒక పనిని తమ యొక్క గుర్తింపుగా, జీవనాధారంగా భావిస్తుండేవారు, దానిని ఆసక్తితో చేస్తుంటారు. ఈ విధంగా ఆసక్తితో చేస్తుండేవారికి జీవితంలో ఏమేమి లభిస్తుంటాయి?

- సగటు మనుషులు ఒక పనిని తమకు ఆదాయాన్ని అందించే అవకాశంలాగ మాత్రమే భావిస్తుంటారు. ఆ పనిని ఆసక్తితో చేస్తుండేవారు, జీవిత పర్యంతం తమ గౌరవమర్యాదలను, గుర్తింపును అందించే విషయం అంటూ దానిని ఉన్నతంగా భావిస్తూ, చక్కగా పనులను చేస్తుంటారు.
- సగటు మనుషులు ఒక పనిని స్వల్పకాలపు పనిగానే భావిస్తుంటారు. ఆ పనిపట్ల వారికి ఎటువంటి ఆసక్తి ఉండదు. ఆసక్తిగల ఉద్యోగులు, ఏ సమయంలోనైనా ఆ పనిని గురించిన ఆలోచనలతోనే ఉంటుంటారు. తమకు అందించిన పనులను అంకిత భావంతో చేస్తుంటారు. తోటివారి దగ్గర ఆ యా పనులకు సంబంధించి ప్రశంసలను పొందుతుంటారు.
- ఒక పనిలో చేరిన తరువాత, ఆ పనికి అవసరమవుతుండే ప్రతిభ, నైపుణ్యత మరియు శిక్షణను పొందడంపట్ల సగటు మనుషులు ఏమంత ఆసక్తి చూపించడం లేదు. ఆసక్తిగల మనుషులు, ఆ పనికి సంబంధించిన శిక్షణలు ఎక్కడెక్కడ లభిస్తుంటాయో, అక్కడకు వెళ్ళి నేర్చుకుంటుంటారు.
- ఒకపని ద్వారా లభించే జీతాన్ని మాత్రమే ఫలితంగా భావిస్తుండేవారు సగటు మనుషులు. ఆసక్తి గల వ్యక్తులకు, ఆ పని ద్వారా లభించే అనుభవాలు, మానసిక తృప్తే ప్రధానంగా కనిపిస్తుంటాయి. ఆదాయం అనేది ఆ తరువాతి విషయమే.
- సగటు మనుషులకు తాము చేస్తుండే పనుల ద్వారా గొప్ప పురోగతి లభించదు. వారు, అందుకు తగిన వ్యక్తులు కాదనే విషయాన్ని సంస్థ యాజమాన్యం భావించడం మరింత ప్రతిభావంతంగా చేస్తూ సంస్థకు లాభాలను అందించడం వలన, వారికి పదోన్నతి, జీతం పెంపుదల అంటూ అన్నీ లభిస్తుంటాయి. వారి యొక్క ఆసక్తే దీనివెనుకనున్న కారణం.
- సగట మనుషుల ఆగమనం గొప్ప బలంలాగనో, వారు ఉద్యోగాన్ని వదలి వెళ్ళడం పెద్ద నష్టంగానో సంస్థలు భావించడం లేదు. అయితే ఆసక్తిగల ఉద్యోగులను ఏ ఒక్క సంస్థ కూడ వదిలేందుకు ఇష్టపడదు. ఒకవేళ వారు రాజీనామా చేసి వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నట్లయితే, వారిని ఎలాగైనా సంస్థలో పని చేసే విధంగా తగిన ప్రయత్నాలను సంస్థ యాజమాన్యం చేస్తుంటుంది. పని ఆసక్తితో చేసేవారికి ఉన్నతి లభిస్తుంటుంది.

Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL



SUKRA SUPER FINE COTTON VESTS | ROMEX SUPERIOR BANIANS | RISE-UP PREMIUM BANIANS | ACOSTE LUXURY INNERWEARS | Breeze Eye Let Vests | WinStripe STRIPED BANIANS | ARCHERY GYM VEST | COMPACT PREMIUM COTTON RIB VESTS | LITTLE STARS KIDS INNERWEARS

Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-12-2025. Posted at Tirupur BPC on 5th of every month.